
నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
గురువారం 4, జులై 2024 | 16 పేజీలు



## హాస్టల్ ఇల్లు లాటింది : కలెక్టర్



జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి

2లో..

## చేతిలో చిల్లిగవ్వలేక ఊసూరు మంటున్న

# అన్నదాత






**భువనగిరి, ప్రభాతవార్త :** సేద్యానికి చేతిలో చిల్లిగవ్వ లేక అన్నదాతలు ఊసురుమంటున్నారు. చేతి నిండా పెట్టుబడి కావాల్సిన పంట రుణాలు ఇవ్వాల్సిన బ్యాంకర్లు సైతం సవా లక్ష కొర్రీలు పెడుతూ తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు. వాస్తవంగా సీజన్ ప్రారంభం అయి నెల రోజులు గడిచిపోతున్నా బ్యాంకర్లు రైతులకు రుణాలు ఇవ్వడానికి మొగ్గు చూపకపోతుండడంతో సేద్యానికి కావాల్సిన పెట్టుబడుల నిమిత్తం అన్నదాతలు వడ్డీ వ్యాపారులను ఆశ్రయిస్తున్నారు. ఇదిలా ఉండగా గత ప్రభుత్వం రైతుల పెట్టుబడి నిమిత్తం రైతు బంధు కార్యక్రమానికి శ్రీకారం చుట్టి ఎకరాకు రూ.5వేల చొప్పున రైతుబంధు నిధులను జమ చేస్తూ వస్తుంది.

లభించని రైతు భరోసా

నిబంధనలపై స్పష్టత కరువు

అభిప్రాయ సేకరణలో నిమగ్నమైన అధికారులు

24,63,231 మంది రైతులకు సుమారుగా రూ.3097.99కోట్లు రైతుల ఖాతాలో జమ చేసినట్లు అధికారుల గణాంకాలు

ఇప్పటికి యాదాద్రి భువనగిరి జిల్లాలో 218 వానాకాలం సీజన్ నుంచి 223 యాసంగి సీజన్ వరకు 24,63,231 మంది రైతులకు సుమారుగా 3097కోట్ల 99లక్షల రూపాయలు రైతుబంధునిధుల కింద రైతుల ఖాతాలో జమ చేసినట్లు అధికారుల గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ఇదిలా ఉండగా .. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం రైతు బంధు స్థానంలో రైతు భరోసా కార్యక్రమాన్ని తీసుకువచ్చి సీజన్‌లో ఎకరాకు 7,500ల చొప్పున పెట్టుబడి సాయం అందిస్తామని హామీని ఇచ్చింది.

2 లో..

## ఇక ప్రత్యేక

# అధికారుల పాలన




2లో...

ముగిసిన ఎంపీపీ, ఎంపీటీసీల పదవీకాలం

నేడు ముగియనున్న జెడ్పీ చైర్మన్లు, జడ్పీటీసీల పదవీకాలం

ప్రభాతవార్త, సూర్యాపేట:

ఎంపీపీ, ఎంపీటీసీల పదవీకాలం బుధవారం ముగిసింది. 2019 జూలై 4న ప్రమాణ స్వీకారం చేశారు. ఐదు సంవత్సరాలు పదవీ కాలం ముగియడంతో ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఆయా మండల పరిషత్తు కార్యాలయాల్లో ఎంపీపీ, ఎంపీటీసీలకు వీడ్కోలు సన్మానం కార్యక్రమాలు కూడా నిర్వహించారు.

## చిన్నారి ప్రాణాలు బలిగొన్న

# బైక్ సరదా

**అడ్డగూడూరు ప్రభాతవార్త:** ఇంట్లో మారం చేస్తున్న కుమార్తెను సరదాగా బైక్ పైన తండ్రి బయటికి తీసుకెళ్లగా ఆ సరదా కాస్త చిన్నారి ప్రాణాలను బలిగొన్న సంఘటన బుధవారం మండలంలో చోటుచేసుకుంది.పూర్తి వివరాల్లోకి వెళితే చిర్రగూడూరు గ్రామానికి చెందిన మొల్కపురి శివ ఉమారాణి దంపతులు అల్లారుముద్దుగా పెంచుతున్న తన కూతురు ఈశితను ఆమె తండ్రి బైక్ పైన్ సరదాకు అనంతారం గ్రామ బ్రిడ్జ్ పైకి తీసుకెళ్లాడు.



2లో...

## చేతిలో చిల్లిగవ్వలేక ఊసురుమంటున్న అన్నదాతలు

మొదటి పేజీ తరువాయి

అధికారంలోకి వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఒక వైపు రుణమాఫీపై దృష్టి సారించి ఏకకాలంలో రూ.2లక్షలను ఒకే దఫా మాఫీ చేసే కసరత్తును వేగం పెంచడంతో వ్యవసాయ రైతాంగంలో కొంత ఊరట కనిపిస్తుంది. ఇదిలా ఉండగా అదే తరహాలో రైతు భరోసా కార్యక్రమం కింద సేద్యానికి ముందే కావాల్సిన పెట్టుబడిని రైతు భరోసా కింద పెట్టుబడి అందుతుందేమోనని గంపెడాశలతో ఉన్న అన్నదాతలకు నిరీక్షణలే మిగులుతున్నాయి. అటు బ్యాంకుల నుంచి పంట రుణాలు పొందక ఒకవైపు, చేతిలో చిల్లిగవ్వ లేక మరోవైపు వడ్డీ వ్యాపారులను ఆశ్రయించి సేద్యాన్ని ముందుకు నడపాల్సిన దుస్థితి నెలకొంది. ప్రభుత్వం రైతు బంధు స్థానంలో రైతు భరోసా కార్యక్రమాన్ని తీసుకొచ్చినప్పటికి పెట్టుబడి సహాయంలో సమూల మార్పులకు శ్రీకారం చుట్టే పనిలో నిమగ్నమైంది. ఇందులో భాగంగా మండల స్థాయిలోని రైతు వేదికల్లో, సహకార కేంద్రాల ఆవరణలో రైతులతో సమీక్షా సమావేశాలు నిర్వహించి అభిప్రాయ సేకరణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఈ కార్యక్రమం నేటి వరకు అధికారులు నిర్వహించనున్నారు. వాస్తవంగా 5 ఎకరాలలోపు పెట్టుబడి సహాయం చేయాలని కొంతమంది, 10 ఎకరాలలోపు భూములు కలిగిన రైతులకు రైతు భరోసా నిదులు విడుదల చేయాలని అభిప్రాయాలు వెలుబడుతున్నప్పటికి మెజార్టీ రైతుల మాత్రం ప్రభుత్వ ఉద్యోగులు పడావు భూములు మినహాయించి 10 ఎకరాల లోపు భూములు కలిగి సేద్యం చేసిన వారికే పెట్టుబడి నిధులు విడుదల చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లాలోని వ్యవసాయ రైతాంగం మెజార్టీ అభిప్రాయయం వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో 8,55,922 ఎకరాల భూమలు ఉండగా, అందులో 6,18,390 ఎకరాల భూమి సాగులోకి వచ్చే అవకాశాలు ఉన్నట్లు వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. కాగా ... గత నెల 29 నుంచి బుధవారం వరకు రైతు బంధు అమలుపై క్షేత్రస్థాయిలో అభిప్రాయ సేకరణ చేసేందుకు జిల్లా సహకార బ్యాంకు ఆధ్వర్యంలో గల 21 సహకార కేంద్రాల్లో గల 91,794 మంది రైతుల నుంచి అభిప్రాయ సేకరణ చేసే పనిలో నిమగ్నమయ్యారు. ఇదిలా ఉండగా ... రైతు భరోసా అమలు నిబంధనలపై స్పష్టత కరువు అవ్వడంతో క్షేత్రస్థాయిలోని రైతులు పెట్టుబడినిమిత్తం పడరాని పాట్లు పడుతున్నారు. ఇప్పటికైనా వ్యవసాయ రైతాంగానికి కావాల్సిన పెట్టుబడులను చేతినిండా అందేలా బ్యాంకర్లు విరివిరిగా రుణాలు ఇవ్వడంతో పాటు రైతు భరోసా నిధులను సకాలంలో రైతులకు ఖాతాలో జమ చేసి ఆపన్నహస్తం ఏ మేరకు అందిస్తారో వేచిచూడాల్సిందే.

## చిన్నారి ప్రాణాలు బలిగొన్న బైక్ సరదా

మొదటి పేజీ తరువాయి

అదే సమయంలో శివకు ఫోన్ రావడంతో శివ బైక్‌ను బ్రిడ్జిపైన పక్కకు ఆపి బైక్ పైనే కూర్చోని ఫోన్ మాట్లాడుతుండగా బైకుపై కూర్చున్న చిన్నారి బైక్ ఆటోమేటిక్ స్టార్ట్ బటన్ నొక్కింది. దీంతో ఒక్కసారిగా బైక్‌తో సహా తండ్రి శివ చిన్నారి ఈశిత బ్రిడ్జి కింద పడిపోయారు. దీంతో చిన్నారి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే సూర్యాపేటకు తరలించగా మార్గమధ్యంలో మృతి చెందిందని తండ్రికి స్వల్ప గాయాలైనట్లు స్థానికులు తెలిపారు.

## ఇక ప్రత్యేక అధికారుల పాలన

మొదటి పేజీ తరువాయి

అధికారులు, నాయకులు, మాజీ సర్పంచులు, నేడు పదవీకాలం ముగించుకోనున్న జడ్పీటీసీలు సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఐదేళ్లలో చేపట్టి పూర్తి చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ఈ సందర్భంగా వివరించారు. పదవీకాలంలో తమకు సహకరించిన అధికారులకు, నాయకులకు, ప్రజలకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజాప్రతినిధులుగా ప్రజలకు సేవలు అందించడంలో ఎంతో సంతృప్తిని పొందామని, వారి ఆధారాభిమానాలను ఎప్పటికీ మరిచిపోలేమని పేర్కొన్నారు. అభివృద్ధి లక్ష్యంగా పనిచేశామని, తిరిగి అవకాశం వస్తే పదవులను చేపట్టి మరింత అభివృద్ధికి తోడ్పడతామని వారు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతము స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించేందుకు సముఖంగా లేదు. అక్టోబర్, నవంబర్ మాసాల్లో ఎన్నికలను నిర్వహించేందుకు ప్రభుత్వము ఆసక్తి చూపుతుంది. ఈ లోపు ప్రత్యేక అధికారులతో పరిపాలన కొనసాగించేందుకు ప్రభుత్వము నిర్ణయించింది. ఇప్పటికే మండలాలకు ప్రత్యేక అధికారులను నియమించారు. జిల్లాస్థాయి అధికారులను మండల ప్రత్యేక అధికారులుగా నియమించగా ఎప్పటికప్పుడు అభివృద్ధి కార్యక్రమాలను వారు పర్యవేక్షిస్తున్నారు. మండల పరిషత్తు అధ్యక్షుల పదవీ కాలము ముగిసిన నేపథ్యంలో ప్రస్తుతం ఉన్న మండల ప్రత్యేక అధికారులను కొనసాగిస్తారా లేదా మరొకరిని నియమిస్తారా అనేది నేడు స్పష్టత రానుంది. జిల్లాస్థాయి అధికారులను మండల ప్రత్యేక అధికారులుగా నియమించనున్నారు. ప్రస్తుతము గ్రామ పంచాయతీలకు త్రప్యేక అధికారులు అభివృద్ధి కార్యక్రమాలను సమీక్షిస్తున్నారు. సమస్యల పరిష్కారానికి తోడ్పడుతున్నారు. ఏడాది ఫిబ్రవరి 2 నుండి గ్రామపంచాయతీలలో ప్రత్యేక అధికారుల పాలన ప్రారంభమైంది. నేటి నుండి మండల పరిషత్తులు కూడా ప్రత్యేక అధికారుల పాలనలోకి వెళ్ళనున్నాయి. నల్లగొండ జిల్లాలో 31 మండలాలు ఉన్నాయి. 349మంది ఎంపీటీసీలు ఉన్నారు. 31 మంది ఎంపీపీలు, 349 మంది ఎంపీటీసీల పదవీ కాలము బుధవారం ముగిసింది. సూర్యాపేట జిల్లాలో 23 మంది ఎంపీపీలు, 235 మంది ఎంపీటీసీల పదవీకాలం ముగిసింది. యాదాద్రి భువనగిరి జిల్లాలో 17 ఎంపీపీలు, 168 మంది ఎంపీటీసీల పదవి కాలం ముగిసింది. నల్గొండ జిల్లాలో 844 గ్రామపంచాయితీలు, సూర్యాపేట జిల్లాలో 475 గ్రామపంచాయతీలు, యాదాద్రి భువనగిరి జిల్లాలో 421 గ్రామపంచాయతీలు ఉన్నాయి. గ్రామపంచాయతీలన్ని ప్రత్యేక అధికారుల పాలనలో కొనసాగుతున్నాయి. ఇది ఇలా ఉండగా నేడు ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని మూడు జిల్లా పరిషత్ చైర్మన్‌ల పదవీ కాలము ముగియనుంది. అదేవిధంగా 71 మంది జెడ్పిటీసీల పదవీ కాలము ముగుస్తుంది. సూర్యాపేట జిల్లాలో 23 జడ్పీటీసీలు, నల్లగొండ జిల్లాలో 31 జెడ్పిటీసీలు, యాదాద్రి భువనగిరి జిల్లాలో 17 మంది జడ్పీటీసీల పదవి కాలము నేడు యుగియనుంది. ప్రభుత్వము ఒకటి రెండు రోజుల్లో మండల ప్రత్యేక అధికారులను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయనుంది. సర్పంచ్ ఎన్నికలు 2019 జనవరిలో జరిగాయి. ఎంపీపీ, జడ్పీటీసీ, జిల్లా పరిషత్ చైర్మన్‌ల ఎన్నికలు 2019 మే నెలలో నిర్వహించారు. ప్రమాణ స్వీకారాలు మాత్రం ఎంపీపీలు 2019 జూలై నాలుగున ప్రమాణ స్వీకారం చేయగా, జెడ్పిటీసీలు, జిల్లా పరిషత్ చైర్మెన్లు, 2019 జూలై 5న ప్రమాణస్వీకారం చేశారు. ఈ క్రమంలో పదవీకాలం ముగియడంతో ఎన్నికలు ఆలస్యం కానున్నందున ప్రభుత్వము ప్రత్యేక అధికారులను నియమించేందుకు నిర్ణయించింది. వరుస ఎన్నికల నేపథ్యంలో ప్రభుత్వము స్థానిక సంస్థల ఎన్నికలను కొద్ది రోజులు వాయిదా వేసింది. శాసనసభ, లోక్సభ, ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణతో అభివృద్ధి కార్యక్రమాలు, పరిపాలన వెనక పట్టు పట్టడంతో అభివృద్ధిపై దృష్టి సారించే విధంగా స్థానిక సంస్థల ఎన్నికలు వాయిదా వేసిన సంగతి తెలిసిందే. అదేవిధంగా బీసీ కులగణన చేయాలని బీసీ సంఘాలు పట్టుబడుతున్నాయి. 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని, కులగణన చేసిన తర్వాతే స్థాణిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని బీసీ సంఘాలు కోరడతంతో ప్రభుత్వం కూడా ఆలోచనలో పడింది. బీసీలకు ఇచ్చిన హామీ నెరవేర్చకపోతే వారి నుండి వ్యతిరేకత వస్తుందేమోనని ప్రభుత్వము ఆలోచిస్తుంది. దూర దృష్టితో ఆలోచించి నిర్ణయము తీసుకునేందుకు ప్రభుత్వము సిద్ధమయింది. అధికారులు మాత్రం బీసీల రిజర్వేషన్ల వివరాలు ప్రభుత్వానికి పంపారు. ఏది ఏమైనాప్పటికీ పదవీకాలం ముగియడంతో ప్రత్యేక అధికారులు బాధ్యతలు చేపట్టనున్నారు.



## హాస్టల్ ఇల్లు లాటింది

**వసతి గృహాల అధికారులకు తల్లికున్నంత ఓర్పు ఉండాలి**

**విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించం**





ప్రభాతవార్త, ప్రతినిధి నల్గొండ :

ప్రభుత్వ హాస్టల్లో ఉంటూ విద్యనభ్యసించే విద్యార్థులు అందరూ దారిద్ర్య రేఖకు దిగవనున్న వారే ఉంటారని, హాస్టల్ వార్డెన్‌గా పనిచేసే అధికారులకు తల్లికున్నంత ఓపిక ఉండాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు.

బుధవారం ఆయన జిల్లా కలెక్టర్ కార్యాలయం ఆవరణలో ఉన్న ఉదయాదిత్య భవన్‌లో అన్ని సంక్షేమ హాస్టల్‌ల వెల్ఫేర్ అధికారులు, కేజీబీవీ పాఠశాలలు, మోడల్ పాఠశాలల ప్రిన్సిపాల్స్, సంబంధిత జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశానికి హాజరయ్యారు. హాస్టల్ ఇల్లు లాంటిదని, హాస్టల్ నిర్వహణ చాలా కష్టతరమైనప్పటికీ ప్రభుత్వం పేద విద్యార్థులకు సేవ చేసే భాగ్యాన్ని మనందరికి కల్పించిందన్నారు. ఎట్టి పరిస్థితులలో హాస్టల్ నిర్వహణ పట్ల నిర్లక్ష్యం వహించకూడదని, సాధ్యం కానివి జిల్లా అధికారుల దృష్టికి తీసుకురావాలని చెప్పారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి.పూర్ణచంద్ర, సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖల ఇంచార్జ్ అధికారులు, పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ కోటేశ్వరరావు, హోసింగ్ పిడి రాజ్‌కుమార్, డిఈఓ బిక్షపతి, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి విజయేందర్ రెడ్డి, డిఎంహెచ్ఓ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, హాస్టల్ వెల్ఫేర్ అధికారులు, కేజీబీవీ పాఠశాలలు, మోడల్ స్కూల్‌ల ప్రిన్సిపాల్స్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ యువజన సంఘం అధ్యక్షులు ఇంజ నరేష్‌కు సన్మానం

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండల కాంగ్రెస్ పార్టీ యువజన సంఘం అధ్యక్షులు ఇంజ నరేష్‌ను బుధవారం పలువురు సత్కరించారు. జన్మదిన సందర్భంగా ఆయనను పూలమాలలు, శాలువాలు, జ్ఞాపకలతో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ, అన్ని పార్టీల నాయకులు, యువకులు, ఉద్యోగులు జర్నలిస్టులు పాల్గొన్నారు.

## సీసీ బ్యాచులు వేస్తూ మరమ్మత్తు పనులు ప్రారంభం

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:

యాదగిరిగుట్ట మున్సిపాలిటీ పరిధిలోని పాత గుట్టకు వెళ్ళు రోడ్డంతా గుంతలమాయామైనందున రోడ్డుకు గతంలో ఎన్ని సార్లు మరమ్మత్తులు చేసిన మట్టి మరమ్మతులు నిలువక గుంతల గుంతలుగా ఏర్పడి ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అని తెలుసుకున్న ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విఫన బీర్ల ఐలయ్య సూచనల మేరకు అన్ని గుంతలలో కూడా సీసీ ప్యాచులు పోయడం, పద్మశాలి సత్రం ముందు సిసి వేయడం యాదాద్రి మున్సిపల్ చైర్ పర్సన్ ఎరుకల సుధా హేమెందర్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ అజయ్ కుమార్ రెడ్డి మొదలు పెట్టారు. ఈ కార్యక్రమంలో బబ్బురి శ్రీధర్ గౌడ్, బిట్టు హరీష్, ఆకవరం సాయి, నరసింహ, పాత గుట్టకు నడుపుటంగా కార్మికులు, దాతార్పల్లి గుల్లగుడిసెలు నడుపు ఆటో కార్మికులు పాల్గొన్నారు.

## ఎంపీపీచే జర్నలిస్టులకు సత్కారం

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండలంలోని జర్నలిస్టులను రాజాపేట ఎంపీపీ గోపగాని బాలమణి యాదగిరి గౌడ్ ప్రత్యేక జ్ఞాపకాలతో చేనేత శాలువాతో సత్కరించారు. బుధవారం రాజాపేట మండల పరిషత్ కార్యాలయంలో ప్రజాప్రతినిధులు ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమం అనంతరం ఎంపీపీ జర్నలిస్టులను ప్రత్యేకంగా ఆహ్వానించి సత్కరించారు. రాజకీయంగా మండల అభివృద్ధి కోసం సమస్యల పరిష్కారం కోసం అన్ని విధాలుగా ప్రజాప్రతినిధులకు రాజాపేట మండల జర్నలిస్టులు చేదోడు వాదోడుగా ఉన్నారని ఎంపీపీ కితాబ్ ఇచ్చారు. రాజాపేట ఎంపీటీసీ దాచేపల్లి రాజు, రఘునాథపురం ఎంపీటీసీ బుడిగే రేణుక, పారుపల్లి ఎంపీటీసీ రాపోలు కవిత, రేణిగుంట ఎంపీటీసీ బద్దుల మౌనిక తదితరులు కూడా జర్నలిస్టులను సత్కరించారు. రాజాపేట మండల కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు ఇంజ నరేష్ జర్నలిస్టులకు నోటు పుస్తకాలు అందజేసారు. ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సూచన మేరకు శాలువాలతో సన్మానం బదులు నోటు పుస్తకాలు పంపిణీ చేయాలని సలహా మేరకు జర్నలిస్టులకు నోటు పుస్తకాలు అందజేసినట్లు నరేష్ చెప్పారు.

## పార్టీని వదిలి పెడుతున్న వారు నామినేటెడ్ పదవులకు రాజీనామా చేయాలి

బీఆర్ఎస్ డిమాండ్

రాజాపేట ప్రభాతవార్త:

బీఆర్ఎస్ పార్టీలో పదవులు అనుభవించి బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల కష్టాలపైన నామినేటెడ్ పోస్టులు అనుభవించి, పార్టీలో అన్ని అవకాశాలు పొంది ఇప్పుడు బీఆర్ఎస్ ఓటమి చెందగానే పార్టీ వీడి వెళుతున్న నాయకులకు రాబోయే రోజుల్లో రాజకీయ సమాధి తప్పదని హెచ్చరించారు.

బుధవారం రాజాపేటలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఈమడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. పార్టీకి రాజీనామా ప్రకటించిన నాయకులు తమకు ఉన్న ప్రోటోకాల్ పదవులను కూడా స్వచ్ఛందంగా రాజీనామా చేస్తే రాజీనామాకు ఆమోదం ఉంటుందన్నారు. పదవులు వెంబడి పెట్టుకొని పోవడం సరైనది కాదని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ మహిళా అధ్యక్షురాలు ఎడ్ల బాలలక్ష్మి, జిల్లా నాయకులు బిల్ల శ్రీనివాస్, మండల సీనియర్ నాయకులు సట్టు తిరుమలేష, మండల పార్టీ సెక్రెటరీ జనరల్ సందిల భాస్కర్ గౌడ్, యువజన అధ్యక్షులు పల్లె సంతోష్ గౌడ్, మండల కార్యదర్శి రేగు సిద్ధులు, మోత్కుపల్లి బాలకృష్ణ, వరిమడ్ల బాలకృష్ణ, పిట్టల వెంకటేష్, తండ వెంకటేష్, ఠాగూర్ ప్రమోద్ సింగ్, భోగ హరినాధన, మోత్కుపల్లి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత మనందరిదీ

: బిజెపి జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్

బీబీనగర్, జూలై 3 ప్రభాతవార్త

పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని బిజెపి జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ అన్నారు. డా॥శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జయంతి, వర్ధంతి వేడుకలను పురస్కరించుకుని రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు క్లీన్ ఇండియా హెల్త్ ఇండియా కార్యక్రమాల స్ఫూర్తితో మండల పార్టీ అధ్యక్షులు ఇంజమూరి ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి కాసుల శ్రీకాంత్‌గౌడ్‌ల ఆద్వర్యంలో బుధవారం బీబీనగర్ పెద్ద చెరువులో ప్లాస్టిక్ వస్తువులను తొలగించే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్లాస్టిక్ నిషేదించి దాన్ని వాడకుండా ప్రజలను చైతన్య పరిచేందుకు అనేక కార్య క్రమాలను చేపడుతుందని, ప్లాస్టిక్‌ను వాడకుండా ప్రజలను చైతన్య పరచడంతో పాటు పర్యావరణం కాపాడేందుకు త్రపి ఒక్కరు బాధ్యతగా తీసుకుని మొక్కలు నాటాలన్నారు. ఇజల్లాలోని బీబీనగర్,



చౌటుప్పల్ ప్రాంతాల్లో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని చెప్పి సబ్సీడీలు తీసుకుని పరిశ్రమలు నెలకొల్పినట్లు తెలిపారు. పరిశ్రమలు రసాయన వ్యర్థ పదార్థాలను సారవంతమైన భూముల్లోకి వదలడంతో రైతులు ్ర పజలు తీవ్ర ఇబ్బందులకు గురైతన్నారన్నారు. బీబీనగర్ చెరువులోకి కెమికల్ పరిశ్రమలు, ఎయిమ్స్ ఆస్పత్రి వదిలిన వ్యర్థ పదార్థాలతో చెరువులోని చేపలు చనిపోతన్నా యన్నారు. దీంతో మత్స్య కారులు ఎంతో నష్టపోతున్నారని, ప్రభుత్వం దీనిపై దృష్టి సారించి కాలుష్యం కాకుండా చూడా లన్నారు. ఎయిమ్స్ ఆస ్పత్రి నుంచి వచ్చే వ్యర్థ పదార్థాలు రగామం వచ్చే మురికి నీరుతో చెరువులోని స్వచ్ఛమైన నీరు కలుషితం జరిగే ప్రమాదం ఉందన్నారు. చెరువును కాపాడాల్సిన బాద్యత బీబీనగర్ ప్రాంత ప్రజలపై ఉందన్నారు. బీబీనగర్ చెరువును మిని ట్యాంక్‌బండ్‌గా మార్చాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు బోయపల్లి గోపాల్‌రెడ్డి, జిల్లా యువమోర్చా ఉపాధ్యక్షులు భువనగిరి సందానందంగౌడ్, ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు బిట్ల రవి, జిల్లా ఓబిసి మోర్చా అధ్యక్షులు నీలం లక్ష్మణ్, మండల కిషన్‌మోర్చా అధ్యక్షులు లింగారెడ్డి, గిరిజన మోర్చా కార్యదర్శి ధరావత్ రాజు, బీర్ల ఐలయ్య, బీర్ల ఐలయ్య, వంశీగౌడ్, ప్రదీప్‌గౌడ్ తదితరులున్నారు.

# ఎలాంటి షరతులు లేకుండా సాగు చేస్తున్న భూములకు రైతు బరోసా కల్పించాలి




చౌటుప్పల్, జూలై 3 ప్రభాతవార్త

వ్యవసాయ సాగుకు అనువైన భూములకు ఎలంటి షరతులు లేకుండా, 10 ఎకరాలకు పైబడిన రైతులకు సైతం రైతు భరోసా ఇవ్వాలని చౌటుప్పల్ సింగిల్‌విండో సర్వసభ్య సమావేశం బుధవారం ఏకగ్రీవంగా తీర్మాణించింది. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రైతు బరోసా(రైతు బంధు) పథకంపై రైతుల అభిప్రాయాలను తీసుకునేందుకు చౌటుప్పల్ వ్యవసాయ సహకార సంఘం రైతు భరోసా పథకంపై రైతుల నుంచి సలహాలు, సూచనలు స్వీకరించారు. ఈ సందర్భంగా సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి మాట్లాడుతూ రైతు బరోసా ఇవ్వడంలో ఐటి, జిఎస్టీ, రేషన్ కార్డు తదితరాలను పరిగణలోకి తీసుకుని కొర్రీలు పెట్టేందుకు కుట్ర పన్నుతున్నారని, ఎలాంటి షరతులు లేకుండా 10 ఎకరాలకు పైబడి ఉన్న రైతులకు సైతం రైతు బంధు అందించాలన్నారు. ఈ సందర్భంగా పసలువురు రైతులు మాట్లాడుతూ వ్యవసాయ సాగు చేయడంలో రైతులకు అన్ని ధరలు పెరిగి భారంగా మారిందని, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరను పెంచి ఆదుకోవాలన్నారు. విద్యుత్ నిరంతరం సరఫరా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎడిఎ దేవిసింగ్, ఎంఎఓ ముత్యాల నాగరాజు, శైలజ, వైస్ చైర్మన్ చెన్నగోని అంజయ్యగౌడ్, మాజీ జెడ్పీటిసి పెద్దిటి బుచ్చిరెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, చీరిక సంజీవరెడ్డి, సిఇఓ ఎరుకల రమేష్‌గౌడ్‌తో పాటు పాలువురు డైరెక్టర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు బరోసాపై అవగాహణ

సంస్థాన్‌నారాయణపురం, జూలై 3 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రైతు బరోసా(రైతు బంధు) పథకంపై రైతుల అభిప్రాయాలను తీసుకునేందుకు నారాయణపురం వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ జక్కడి జంగారెడ్డి ఆద్వర్యంలో ప్రత్యేక సర్వసభ్య సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు బరోసా పథకంపై పలు సలహాలు, సూచలను రాతపూర్వకంగా స్వీకరించారు. స్వీకరించిన ప్రతిపాధనలను ప్రభుత్వానికి విన్నవించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార శాఖ అధికారి నాగమణి, సహకార శాఖ ఫీల్డ్ అధికారి జమీల్, ఎంఎఓ ఉమ, పాలకవర్గ సభ్యులు బొడ్డుపెల్లి గాలయ్య, ముత్యాల అంజయ్య, బానోతు కిషన్, గడ్డం పెంటయ్య, నీళ్ల జంగయ్య, గడ్డం పాపమ్మ, బెల్లంకొండ పారిజాత, కార్యదర్శి బొడ్డుపల్లి శేఖర్, సిబ్బంది తదితరులున్నారు.

## నేలపట్లలో దోబీఘాట్ నిర్మాణ పనులు ప్రారంభం

చౌటుప్పల్, జూలై 3 ప్రభాతవార్త



చౌటుప్పల్ మండలం నేలపట్ల గ్రామంలో మండల పరిషత్ నిధులు రూ.2 లక్షలతో చేపట్టిన రజకుల దోబీఘాట్ నిర్మాణ పనులను ఎంపిపి తాడూరి వెంకట్‌రెడి , జెడ్పీటిసి చిలుకూరి ప్రభాకర్‌రెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఐదేళ్ల కాలంలో మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు తమవంతు సహాయ సహకారాలు అందించామని, తమకు సహకరించిన ప్రతి ఒక్కరికి వారు ధన్యవాదాలు తెలిపారు. ఎంపిటిసి తడక పారిజాత మోహన్ ఆద్వర్యంలో జరిగిన కార్యక్రంలో మాజీ సర్పంచులు గుండు మల్లయ్య, మాజీ ఉప సర్పంచు పాలమాకుల యాదయ్య, నాయకులు ఇంద్రసేనారెడ్డి, పాలమాకుల నరి ్సంగ్, రన్సిం ంహా, నాగేష్, సంజీవ, నిమ్మల నరసింహా, స్వామి, పెంటయ్య, జంగయ్య, శంకర్ తదితరులున్నారు.

## సమాచార హక్కు రక్షణ చట్టం-2005 జిల్లా అధ్యక్షునిగా దబ్బటి శేఖర్‌కు ఘన సన్మానము

**చౌటుప్పల్, జూలై 3 ప్రభాతవార్త** సమాచార హక్కు రక్షణ చట్టం 2005 యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షునిగా దబ్బుటి శేఖర్ ఎన్నికైన సందర్భంగా విపంచి ఫౌండేషన్ ఆద్వర్యంలో బుధవారం ఘనంగా సత్కరించారు. ఈ కార్యర్కమంలో ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్, ప్రముఖ జ్యోతిష్య నిపుణులు కూరేళ్ల నర్సి ంహాచారి, గాయకులు నకిరెకంటి సతీష్ తదితరులున్నారు.

# నేరాలు-దారుణాలు

## మేళ్లచెరువు ఎంపిటిసి భర్త, అచ్యుతరావు గుండెపోటుతో మృతి

మేళ్లచెరువు జూలై 4 ప్రబాతవార్త



మండలకేంద్రమైన మేళ్లచెరువులో బుధవారం ఎంపిటిసి మారిశెట్టి శివరాణి భర్త ముఖ్య కాంగ్రెస్ నాయకులు అచ్యుతరావు (40) అకస్మాత్తుగా గుండె పోటుతో మృతి చెందాడు. హాస్పటల్‌కు తీసుకువెళ్లే అవకాశం లేకుండా ఉదయం పూట గుండెపోటు రావడంతో వెంటనే నిమిషాల్లోనేమృతి చెందాడు. మేళ్లచెరువు గ్రామంలో చాలా మంచి పేరున్న అచ్యుతరావు అకస్మాత్తుగా మృతి చెందటంతో గ్రామం అంతా విషాదఛాయలునెలకొంది. ఎంపిపి కొట్టె పద్మసైదేశ్వరరావు, జడ్పీటిసి చాగంరెడ్డి పద్మ గోవిందరెడ్డి, వైస్ ఎంపిపి గాయం గోపిరెడ్డితోపాటు అనేక మంది కాంగ్రెస్ నాయకులు మృతదేహంపై పూలమాలలు ఉంచి నివాళులర్పించి ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని తెలియజేశారు. అచ్యుతరావు కుటుంబానికి ఎల్లకాలం అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అంతిమయాత్రలో బంధుమిత్రులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, భారీ సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మహిళ అదృశ్యం

నూతనకల్,3జులై,ప్రభాతవార్త:

మండల పరిధిలోని ఎడవెల్లి గ్రామానికి చెందిన గాజుల అనిత గత నెల 29వ తేదీన ఉదయం ఎవరికీ చెప్పకుండా ఇంట్లోనుండి వెళ్లి పోయిందని,చుట్టుపక్కల వారికి,బంధులకు సమాచారం అందించిన ఫలితం లేకపోవడం,ఐదుల రోజులు గడిచినా ఎలాంటి ఆచూకి తెలియకపోవడంతో ఆమె భర్త గాజుల ఉపేందర్ బుధవారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ జూకూరు సైదులు తెలిపారు.

## భవనంపై నుండి పడి కార్మికుడి మృతి

చిట్యాల రూరల్, జులై 03, ప్రభాతవార్త:



భవన నిర్మాణ పనుల్లో భాగంగా పనిచేస్తూ దానిపై నిర్మించే లిఫ్టును సరి చేస్తుండగా ప్రమాదవశాత్తు కిందపడి చికిత్స పొందుతూ కార్మికుడు మృతి చెందిన ఘటన చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. చిట్యాల ఎస్ఐ సైదాబాబు తెలిపిన వివరాల ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నెల్లూరు జిల్లా కొండాపురం మండలం సాయిపేటకు చెందిన దోమల మల్లికార్జున్ వెలిమినేడులో గత పదేళ్ళుగా భవనం నిర్మాణం పనులు చేస్తున్నాడు. అందులో భాగంగా ఈనెల 2వ తేదిన ఓ భవనంపైన జరుగుతున్న నిర్మాణ పనుల్లో భాగంగా లిఫ్టును సరి చేస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు కాలుజారి కింద పడిపోయాడు. దీంతో మల్లికార్జున్ తలకు తీవ్ర గాయాలు కాగా చికిత్స నిమిత్తం హైదరాబాదులోని ఓ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మల్లికార్జున్ (33) బుధవారం మృతి చెందాడు. మృతుడికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. భార్య మహాలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

## ప్రజావాణి ద్వారా నందికొండ ప్రజల సమస్యలు పరిష్కరిస్తాం

– నందికొండ కమిషనర్ దండు శ్రీనివాస్

**నాగార్జునసాగర్, జూలై 03, ప్రభాతవార్త:** ప్రజావాణి ద్వారా నందికొండ ప్రజల సమస్యలను పరిష్కరిస్తామని నందికొండ మున్సిపల్ కమిషనర్ దండు శ్రీనివాస్ అన్నారు. బుధవారం నాగార్జునసాగర్‌లో నందికొండ మున్సి పాలిటీలో ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమం నిర్వహంచారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ నందికొండ మున్సి పాలిటీలో ప్రతి గురువారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలను పరిష్కరించుకోవచ్చన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఈ అవకాశాన్ని పట్టణ ప్రజలు వినియోగించుకోవలని కోరారు.

# గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి ఎంపీటీసీలు విశేష కృషి

**కోదాడ ప్రభాతవార్త:**

గ్రామాల అభివృద్ధిలో ఎంపీపీ, ఎంపీటీసీలు చేసిన కృషి మరువలేనిదని కోదాడ మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు అన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీటీసీలకు ఏర్పాటు చేసిన వీడ్కోలు కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. గడచిన ఐదు సంవత్సరాలుగా గ్రామాల అభివృద్ధికి పార్టీలకు అతీతంగా ప్రజల కోసం వారి సమస్యల పరిష్కారం కొరకు నిత్యం పనిచేశారని మంచి పరిపాలన అందించి ప్రజల మనసులు గెలిచారని కొనియాడారు. అనంతరం ఎంపీపీ మల్లెల రాణి, జెడ్పిటీసీ మందలపు కృష్ణకుమారితో పాటు ఎంపీటీసీలను శాలువా, పూల బొకేలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్



చైర్మన్ సామినేని ప్రమీల, పీసీసీ డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వంగవీటి రామరావు, అల్తాఫ్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసా పథకంపై రైతుల నుండి అభిప్రాయ సేకరణ



**కోదాడ ప్రభాతవార్త:**

రైతు భరోసా పథకం పట్ల రైతుల అభిప్రాయాలు తెలుసుకునేందుకు ప్రత్యేక సర్వసభ్య సమావేశాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా సహాకార అధికారి ఎస్.పద్మ తెలిపారు. బుధవారం స్థానిక పీఏసిఎస్ కార్యాలయంలో చైర్మన్ ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డితో కలిసి రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా 47 సహకార సంఘాల్లో గత నెల 29 నుండి నేటి వరకు రైతులతో సమావేశాలు నిర్వహివంచారు. రైతుల అభిప్రాయాలన్నింటినీ నివేదికలు తయారుచేసి ప్రభుత్వానికి పంపిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ రిజిస్టర్ ఇందిరా, వైస్ చైర్మన్ బుడిగం నరేష్, సీఈఓ మంద వెంకటేశ్వర్లు, డైరెక్టర్ వెంకటేశ్వర్లు, ప్రభాకర్ రావు, గుజ్జ బాబు, పార్వతి, శెట్టి శ్రీనివాసరావు, చంద్రమౌళి, కమతం వెంకటయ్య, పుల్లయ్య, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భారత్ బంద్ విజయవంతం చేయాలి

**కోదాడ ప్రభాతవార్త:**



విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్‌తో విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో గురువారం తలపెట్టిన భారత్ బంద్‌ను విజయవంతం చేయాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బోయిల్ల నవీన్ పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలో నిర్వహించిన డివైఎఫ్ఐ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. నీట్ పరీక్ష కౌన్సిలింగ్‌ను ఆపాలని, ఎన్‌ఎటిని రద్దు చేయాలని, ప్రభుత్వ విద్యా సంస్థల్లో సమస్యలు పరిష్కరించాలని, కార్పొరేట్ ఫీజుల దోపిడీని నియంత్రించాలని, నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని, నీట్ పేపర్ లీక్ మీద సిటింగ్ న్యాయమూర్తితో విచారణ జరిపించి బాధ్యులను కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. డిమాండ్ల సాధనకై అన్ని విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో జరిగే భారత్ బంద్‌ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు తుమ్మ సతీష్, డీవైఎఫ్ఐ నాయకులు పాల్గొన్నారు.

# పేద పిల్లలకు నోట్ పుస్తకాలు పంపిణీ

**కోదాడ ప్రభాతవార్త:**

వేడుకల పేరిట డబ్బు వృధా చేయకుండా పుట్టినరోజు సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే పేద పిల్లలకు నోట్ పుస్తకాలు పంపిణీ చేయడం అభినందనీయమని కోదాడ డివిజన్ విద్యాధికారి సలీం షరీఫ్ అన్నారు. బుధవారం మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు జన్మదినం సందర్భంగా విద్యార్థులకు పుస్తకాలను కోటేశ్వరరావుతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యతోనే ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చని దాతలు అందిస్తున్న సహకారాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని అన్నారు. పేదపిల్లలకు నోట్ పుస్తకాలకు అందించి దాతృత్వం చాటుకున్న కందుల కోటేశ్వరరావును ఈ సందర్భంగా సలీం షరీఫ్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో షాబుద్దీన్, నిరంజన్, కొండల్ రెడ్డి, బుడిగం నరేష్, బడుగుల సైదులు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# 10 ఎకరాల వరకు రైతు భరోసా అందజేయాలి

**కోదాడ ప్రభాతవార్త:**



రాష్ట్ర ప్రభుత్వం అందజేయనున్న రైతు భరోసా నిధులు 10 ఎకరాలు సాగు చేసే రైతుల వరకు అందివ్వాలని పలువురు రైతులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. బుధవారం మండల పరిధిలోని కాపుగల్లు పిఏసిఎస్ కార్యాలయంలో జరిగిన రైతు భరోసాపై అభిప్రాయ సేకరణ కోసం ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశంలో పలువురు రైతులు మాట్లాడారు. సంఘ అధ్యక్షుడు నంబూరి సూర్యం అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా సహాకార అధికారి పద్మ, అసిస్టెంట్ రిజిస్టర్ ఇందిరా, ఇంచార్జ్ ఏడిఏ రజిని, ఆడిటర్ ఆనంద్, ఏఈఓ మహేష్, సంఘ పాలకవర్గం నల్లూరి రమేష్, ముత్తవరపు వీరయ్య, మల్లెల రోశయ్య, మల్లెల ఆదినారాయణ, బాలెబోయిన వెంకటేశ్వర్లు, జిల్లా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# నేడు జరగబోయే భారత్ బంద్‌ను జయప్రదం చేయాలి

**-డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు తుమ్మ సతీష్**



**మునగాల ప్రభాతవార్త:** విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో నేడు జరగబోయే విద్యాసంస్థల భారత్ బంద్‌ను విజయవంతం చేయాలని డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు తుమ్మ సతీష్ అన్నారు. మునగాల మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నీట్ పరీక్ష కౌన్సిలింగ్‌ను ఆపాలని, నీట్ పేపర్ లీక్ మీద సిట్టింగ్ న్యాయమూర్తితో విచారణ జరిపించి బాధ్యులను కఠినంగా శిక్షించాలని అన్ని విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో నేడు జరిగే భారత్ బంద్‌ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

## కోదాడ వార్త



# మంత్రి పదవి ఇవ్వాలి

**నడిగూడెం,జూలై 03, ప్రభాతవార్త :**



మంత్రి వర్గ విస్తరణలో భాగంగా కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతిరెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని నడిగూడెం ఎంపీపీ యాతాకుల జ్యోతి మధుబాబు కోరారు. కోదాడ నియోజకవర్గంలో కాంగ్రెస్ పటిష్టతకు, కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి కష్టకాలంలో అండదండగా నిలిచి పార్టీని అధికారంలోకి తేవడానికి కృషి చేశారని అన్నారు. ఉత్తర తెలంగాణకు ఇద్దరు మహిళా మంత్రులను నియమించి దక్షిణ తెలంగాణలో పద్మావతిరెడ్డికి ఇవ్వకపోవడం సరైంది కాదని అన్నారు. కోదాడ నియోజకవర్గ అభివృద్ధికి ఆమె నిరంతరం శ్రమిస్తుందని అన్నారు. శాసనసభ ఎన్నికల్లో రాష్ట్రంలో అత్యధిక మెజార్టీతో గెలుపొందింది పద్మావతిరెడ్డి అన్నారు. ఆంధ్రకు సరిహద్దు ప్రాంతం అయిన కోదాడ మరింత అభివృద్ధి చెందాలంటే పద్మావతిరెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆలోచించాలని కోరారు.

# గురుకుల పాఠశాలలో వన మహోత్సవం

**నడిగూడెం,జూలై 03, ప్రభాతవార్త :**



సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో బుధవారం వన మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. వివిధ రకాల మొక్కలను నాటారు. పండ్లు, పూలమొక్కలను నాటిన అనంతరం ఎంపీడీవో సయ్యద్ఇమామ్, ప్రిన్సిపల్ సీ.హెచ్.ధనవిజయలక్ష్మి మాట్లాడారు. మొక్కలను సంరక్షించాలన్నారు. అధిక వర్షాలు పడాలంటే మొక్కలను నాటాలన్నారు. అడవుల శాతాన్ని పెంచినప్పుడే అధిక వర్షాపాతం నమోదు అవుతుందని అన్నారు. నాటిన మొక్కలకు సంరక్షణ చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో దుర్గాప్రసాద్, వైస్ ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# కరపత్రాల ఆవిష్కరణ



**నడిగూడెం,జూలై 03, ప్రభాతవార్త :** ఈ నెల 7న హైద్రాబాద్‌లో నిర్వహించే మాదిగ దండోరా రజితోత్సవాలకు పెద్ద ఎత్తున తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరుతూ ఎమ్మార్పీ ఎస్ నాయకులు బుధవారం మండలంలోని వల్లాపురం, సిరిపురం, తదితర గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ బాణాల అబ్రహం మాట్లాడుతూ .. రాష్ట్ర నాయకుల ఆదేశాల మేరకు పల్లెపల్లెకు ఎమ్మార్పీఎస్ కార్యక్రమాన్ని చేపట్టి పెద్ద ఎత్తున కార్యకర్తలను హైద్రాబాద్ తరలించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. కరపత్రాలను ఆవిష్కరించారు. గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో పెద్ద ఎత్తున ఉద్యమించినప్పుడే సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. రజితోత్సవాలకు పెద్ద ఎత్తున తరలి రావాలని అబ్రహం కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు గురువయ్య, జయరాజు, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# తండాల్లో గుప్పుమంటున్న గుడుంబా

..పట్టింపులేని ఎక్సైజ్ శాఖ..?
...సారాయికి బానిసలవుతున్న యువకులు,అంధకారమవుతున్న భవిష్యత్తు
..పిన్న వయసులోనే ముసలి లక్షణాలు
...గ్రామాలకు విస్తరిస్తున్న సారాయి
.. సారాయికి బానిసలై చింద్రమవుతున్న కుటుంబాలు

**పెన్‌పహాడ్,3జులై,ప్రభాతవార్త:**

తండాల్లో గుడుంబా (సారాయి)గుప్పుమంటోంది.ఏ తండాలో చూసినా సారాయి వ్యాపారులు విచ్చలవిడిగా కల్తీ సారాను తయారు చేసి అమ్ముతుండటంతో తాగుడుకు బానిసలై అనేకమంది సారాయి బారిన పడి చిన్నవయసులోనే విచక్షణ జ్ఞానాలను కోల్పోతున్నారు.అంతేకాకుండా చిన్నవయసులోనే కాళ్లు చేతులు వణుకుతూ ముసలి లక్షణాలు వచ్చి మందు ప్రియులు కుటుంబాలకు దూరం అవుతున్నారు.అంతేకాకుండా ఈ వ్యాపారం తండాలతోపాటు పరిసర ప్రాంత గ్రామాలకు కూడా విస్తరించి అనేక మంది యువకులు సారాయికి బాలసలవుతున్నారు.దీంతో వారి కుటుంబాలు చింధ్రమవుతున్నాయి.మత్తు పానీయాలకు అలవాటు పడిన అనేకమంది మందు బాటిళ్లను కొనలేని పరిస్థితిలో తక్కువ ధరలో దొరుకుతుందని ఈ సారాయికి అలవాటు పడి తమ జీవితాలను దుర్భరం చేసుకుని తనువు చాలిస్తున్నారు. ఇంతజరుగుతున్నా ఎక్సైజ్ పోలీస్ శాఖ తండాలపై, తయారీదారులపై ఎటువంటి నిఘాపెట్టక పోవడంతో పాటు పట్టించుకోక పోవడంతో సారాయి తయారీదారుల వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగిపోతుంది. సారాయిదారులు తండాలతోపాటు గుట్టుగా గ్రామాలకు కూడా తరలిస్తు ఎక్కడ చూసినా కల్తి సారాయి అమ్మకాలు విచ్చలవిడిగా కొనసాగుతోంది. సంబందిత అధికారులు ఒకవేళ సారాయిని పట్టుకున్న ముడుపులతో వెను తిరుగుతున్నారని ఆరోపణలు ఉన్నాయి.సారా తయారీదారులపై ఎలాంటి కేసులు పెట్టకపోగా అడపదడపా కేసులు నమోదు చేసిన సారా వ్యాపారుల దగ్గర ముడుపులు తీసుకొని వదిలేస్తున్నారని, అందువల్లే సారాయి తయారికి అలవాటు పడ్డ వ్యాపారులు తమను ఎవరేం చేస్తారులే అన్న ఉద్దేశంతో వ్యాపారాన్ని జోరుగా సాగిస్తున్నారు.ఇటీవల కాలంలో ఓ తండాలో పలువురు సారా తాగి అస్వస్థతకు గురై మరణ అంచులవరకు వెళ్లి తిరిగి బాగుపడిన సంఘటనలు ఉన్నాయి.ఇప్పటికైనా సారాయి వ్యాపారంపై సంబందిత శాఖ అధికారులు దృష్టి సారించి సారాయి బారిన పడకుండా చూడాలని,కుటుంబాలను ఆదుకోవాలని తండాల,గ్రామాల ప్రజలు కోరుతున్నారు.



## గాయపడిన వృద్ధురాలికి ఎంపీ తరపున రూ.50వేలు అందజేత

**మోత్కూర్ ప్రభాతవార్త:**

పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా మోత్కూరు మున్సిపాలిటీలో నిర్వహించిన ర్యాలీలో పాల్గొనేందుకు వచ్చిన గడి బజారుకు చెందిన కనుకు లక్ష్మీ అనే వృద్ధురాలిని ప్రమాదవశాత్తు కారు ఢీ కొట్టడంతో తుంటి ఎముక విరగడం జరిగింది. అప్పట్లో వెంటనే స్పందించిన తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు తక్షణ సాయంగా రూ.10ఏలు అందజేసి విషయాన్ని చామల కిరణ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి సహాయం చేయాల్సిందిగా కోరడంతో చామల కిరణ్ కుమార్ రెడ్డి వృద్ధురాలి అవసరాల కోసం రూ.50వేలను ప్రకటించారు. హైదరాబాద్‌లో శాస్త్ర చికిత్స అనంతరం రెండు నెలలుగా రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ డాక్టర్ గుర్రం లక్ష్మీ నరసింహా రెడ్డి తన హాస్పిటల్‌లో ఉచిత వైద్యం అందించగా పూర్తిగా కోలుకున్న కనుకు లక్ష్మికి బుధవారం మోత్కూర్ టౌన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎంపీ



పంపించిన రూ.50వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండగొని రామ చంద్రు గౌడ్, సీనియర్ నాయకులు అవిశెట్టి అవిలుమల్లు, పన్నాల శ్రీనివాస్ రెడ్డి, పిట్టల బాలయ్య, అవిశెట్టి రాజు, జంగ వెంకటనర్సు, కొణతం నరేందర్ రెడ్డి, కోమటి మత్స్యగిరి, నిమ్మల బిక్షపతి, మేంట నగేష్, జంగ సతీష్, పంగ సురేష్, పిట్టల సంపత్, నిలుగొండ హరీష్, ఎడ్ల ఉపేందర్, కన్నెబోయిన గిరి, పంగ బాలు తదితరులు పాల్గొన్నారు.

## కోనో కార్పస్ మొక్కలను వెంటనే తొలగించాలి

**మోత్కూర్ ప్రభాతవార్త:**



గ్రామ హరిత వనాలలో కోనో కార్పస్ మొక్కలు ఆరోగ్యానికి హాని కలిగించే చెట్లను ప్రభుత్వం తొలగించాలని బీజేపీ నాయకులు నాయకులు కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. ఆ చెట్ల నుంచి పొంచి ఉన్న హాని, ముప్పును ముందస్తుగా గుర్తించకపోవడం, హరితహారం కార్యక్రమంలో ఏటా రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున నాటడంతో పాలడుగు గ్రామ హరిత వనంలో కోనో కార్పస్ మొక్కలు పెరిగి చెట్లుగా అయ్యాయని, ఇంత వరకు ప్రభుత్వ అధికారులు కానీ గ్రామ పాలకవర్గం గాని తొలగించే ప్రయత్నం చేయలేదని, ఈ మొక్కల వల్ల ఆరోగ్యానికి ముప్పు వాటిల్లుతుందని, పర్యావరణవేత్తలు, గత ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారని, దీంతో పలు జిల్లాలో ఈ మొక్కలను తొలగించే ప్రక్రియ కొనసాగుతుందని, ఈ చెట్లని తీసివేసి, ఆక్సిజన్ ఇచ్చే చెట్లని నాటవలసిందిగా భారతీయ జనతా పార్టీ తరపున డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ఉపాధ్యక్షులు గుదే మధుసూదన్ యాదవ్, మండల ఎస్సీ మోర్చా కొంపల్లి గణేష్, ప్రధాన కార్యదర్శి ఆల శివప్రసాద్, బూత్ అధ్యక్షులు కందికట్ల అజయ్, ముక్కాముల మత్స్యగిరి తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అవసరమైన ఎరువులను అందుబాటులో ఉంచాలి

-జిల్లా వ్యవసాయ అధికారి పాల్వాయి శ్రవణ్ కుమార్

**వేములపల్లి ప్రభాతవార్త:**

వానకాలం సీజన్‌లో రైతులకు అవసరమైన ఎరువులను అందుబాటులో ఉంచాలని జిల్లా వ్యవసాయ అధికారి పాల్వాయి శ్రవణ్ కుమార్ అన్నారు. బుధవారం వేములపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గోదాంను సందర్శించి గోదాంలో నిల్వ ఉన్న ఎరువులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఎరువుల విక్రయాలను ఈపాస్ విధానంతో మాత్రమే విక్రయించాలని, ప్రభుత్వ నిబంధనలకు తూచాతప్పకుండా పాటించాలని, నిబంధనలు ఉల్లంఘించిన ఎరువుల దుకాణ యజమానులపై తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రస్తుత వానకాలం సీజన్‌లో రైతులకు అవసరమైన యూరియా డిఏపి ఇతర ఎరువులు అందుబాటులో ఉన్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వేములపల్లి మాడ్గులపల్లి మండల వ్యవసాయ అధికారులు మేకల రుసుంద్రమణి, ధీరావత్ సైదా నాయక్, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యదర్శి బోయినపల్లి రవీందర్ రావు, వ్యవసాయ విస్తరణాధికారి ధీరావత్ నితిన్ నాయక్, సహాకార సిబ్బంది రాజు, శేఖర్, గిరి, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



## ప్రజాప్రతినిధుల కృషి అభినందనీయం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

**కట్టంగూర్, జూలై 3,ప్రభాతవార్త**



మండల సమగ్రాభివృద్ధి కొరకు ప్రజాప్రతినిధులు చేసిన కృషి అభినంద నీయమని నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ఐదు సంవత్సరాల పదవీకాలం ముగుస్తున్న ఎంపిపి జెల్లా ముత్తిలింగయ్యతోపాటు, మాజీ జడ్పీటిసి,ఎంపిటిసి 2 మాద యాదగిరి, ఇతర ఎంపిటిసిలను ఘనంగా సన్మానించారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే వీరేశం ప్రజాప్రతినిధులను సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. ఈకార్యక్రమంలో ఎంపిపి జెల్లా ముత్తిలింగయ్య, మాజీ జడ్పీటిసి,ఎంపిటిసి2 మాద యాదగిరి, వైస్ ఎంపిపి గడుసు కోటిరెడ్డి, ఎంపిటిసిలు పాలడుగు హరికృష్ణ,ఎడ్ల పురుషోత్తంరెడ్డి,బీరెల్లి రాజ్యలక్ష్మిప్రసాద్, వల్లపు నాగలక్ష్మిలతోపాటు ఇతర ఎంపిటిసిలు, ఎంపిడిఓ కార్యాలయ సిబ్బంది పాల్గొని ఘనంగా సన్మానించారు.

## ఘనంగా బాలునాయక్ జన్మదిన వేడుకలు

**డిండి, జూలై 3,ప్రభాతవార్త**



మండలకేంద్రమైన డిండిలో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు పార్టీ నాయకులు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.ఈకార్య క్రమంలో నాయకులు బాదమోని శ్రీనివాస్‌గౌడ్, పున్న దినేష్,ఎం.ఏ.ఖలీం, గడ్డమీది సాయి, పొలం లక్ష్మణ్, పోల వెంకటేష్, రహీం,వావిళ్ల సాలయ్య,కానుగుల శ్రీనివాసులు,షబ్బీర్, ఉమర్, సాయిబాబా, సాలయ్య,బాలయ్య,సాయిలు,వేణుగోపాల్, ఖయ్యుం, ప్రవీణ్, శ్రీశైలం,అలీ,ప్రవీణ్,వెంకటయ్య,సలీం పాల్గొన్నారు.

## ఘనంగా గుడిపల్లి మండలంలో వైస్ ఎంపీపీకి ఆత్మీయ సమ్మేళనం

– స్థానిక ప్రజాప్రతినిధులు,అధికారులు వైస్ ఎ ంపీపీకి ఘనంగా సన్మానం

**పెద్దఅడిశర్లపల్లి,జూలై03,ప్రభాతవార్త:**

ఉమ్మడి పిఏపల్లి మండలం వైస్ ఎంపీపీ అర్వపల్లి సరితనర్సింహ్మాకు గుడిపల్లి మండలంలోని స్థానిక ప్రజాప్రతినిధులు,అధికారులు బుదవారం నాడు గుడిపల్లి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యలయంలో పంచాయతీ కార ్యదర్శి వడ్త్య నవీన్ అద్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు వారిని ఘనంగా శాలువాతో సన్మానించారు,ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు ఈ 5సంవత్సరాల పాటు ఉమ్మడి పిఏపల్లి మండల ప్రజలకు సేవలందించేందుకు సహకరించిన ప్రజాప్రతినిధులకు, అధికారులకు, ప్రజలకు ప్రతి ఒక్కరికి ప్రత్యేకమైన దన్యవాదాలు తెలిపారు,ఈ కార్యక్రమంలో గుడిపల్లి మండలంలోని అన్ని పార్టీల నాయకులు,స్థానిక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ఎమ్మెల్యే బాలు నాయక్ జన్మదిన వేడుకలు

<u>చందంపేట,3జులై,ప్రభాతవార్త:</u>
దేవరకొండ నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత ఎమ్మెల్యే నేనావతన బాలు నాయక్ జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో బుధవారం యువజన కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా చందంపేట మండలం పోలేపల్లి స్టేజి వద్ద యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు రమావత్ సాయిరాథోడ్, నియోజకవర్గ వైస్ ప్రెసిడెంట్ వంశి శర్మ,ప్రధాన కార్యదర్శి రమేష్ నాయక్‌ల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి బాణా సంచా కాల్చి ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బాధ్యనాయక్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ లచ్చిరాం నాయక్, పోలెపల్లి ఎంపిటిసి మంజుల మోతిలాల్‌నాయక్, గగిలాపురం ఎంపిటిసి రామకృష్ణరెడ్డి, కోఆప్షన్ మెంబర్ సాదిక్, చందంపేట ఎంపిటిసి మల్లయ్య యాదవ్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మన్మధరెడ్డి బిసి సెల్ అధ్యక్షులు వెంకన్న, తాజా మాజీ సర్పంచులు లోకేష్ నాయక్,కిషన్ నాయక్, మల్లారెడ్డి, రమేష్ నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు లక్ష్మణ్



నాయక్, సూర్య నాయక్, సూక్యా నాయక్, పగిళ్ల నరసింహ, మహా లక్ష్మయ్య, రవీందర్‌రెడ్డి, విజయ్, బద్దెల సత్యనారాయణ, నాగరాజునాయక్, ఎలుక జలెందర్‌గౌడ్, రావుల శ్రీను,నాగరాజు, బొమ్ము శ్రీను,పగిళ్ల శివ, మధు నాయక్, వినోద్,బాస్కర్,ఎన్ఎస్‌యుఐ నాయకులు శ్రీకాంత్,ఎడ్ల గిరి, ఎండి సోహెల్,అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బాలు నాయక్ జన్మదిన వేడుకలు



..మండల పార్టీ ఆధ్వర్యంలో రక్తదాన శిభిరం

<u>చింతపల్లి,3జులై,ప్రభాతవార్త:</u>
దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ పుట్టినరోజు సందర్భంగా చింతపల్లి మండల కేంద్రంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పుట్టినరోజు వేడకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాణాసంచా కాలుస్తూ, గజమాలతో ఎమెల్యేకు స్వాగతం పలికారు.పార్టీ ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం రక్తదాన శిభిరం నిర్వహించారు.పార్టీ కార్యక్రమాలతో పాటు సేవా కార్యక్రమాల్లో కూడా ముందుంటామని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ,అభిమానులు మరోసారి నిరూపించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అంగిరేకుల నాగభూషణం,వైస్ ఎంపిపి యాదిగౌడ్,మాజీ సర్పంచ్ ముచ్చర్ల గిరి, పిఎసిఎస్ చైర్మన్ లింగంపల్లి వెంకటయ్య,అంగిరేకుల గోవర్ధన్,ఎరుకల వెంకటయ్య గౌడ్,మాజీ జడ్పీటిసిలు హరినాయక్, రవినాయక్, సలీం రియాజ్, జాంగిర్, నరేందర్‌రావు, జీతేందర్‌రెడ్డి, దాసరి శ్రీనివాస్‌యాదవ్, రాటకొండ నరేంద్రప్రసాద్ కొండల్, శ్రీనివాస్‌రెడ్డి,గోవింద్ రవి,గోవింద్ యాదగిరి, మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్త విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయండి

<u>చింతపల్లి,3జులై,ప్రభాతవార్త:</u>
నేడు దేశవ్యాప్తంగా జరిగే విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయాలని ఏఎస్ఎఫ్, ఎన్ఎస్‌యుఐ నాయకులు పిలుపునిచ్చారు.చింతపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దేవరకొండ డివిజన్ ఆర్గనైజింగ్ కార్యదర్శి షేక్ శంషొద్దిన్ మాట్లాడుతూ నెట్,నీట్ పరీక్షలు రాసి నష్టపోయిన విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం నష్ట పరిహారం ఇవ్వాలని,ఇటీవల అమోదించిన నెట్ స్కోర్ విధాన్నాన్ని వెనక్కు తీసుకోవాలని టిఐఎస్ఎస్,ఐఐటి ముంబై నుండి హైద్రాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ వరకు విద్యార్థి సంఘాల నేతలపై పెట్టిన అక్రమ కేసులు,నిర్భంధాలు,ప్రజా స్వామ్య అణచివేత చర్యలు ఆపాలని,పాఠశాలల మూసివేత ఆపేయాలని, కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న పరీక్షలను రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగించాలని డిమాండ్ చేస్తూ కెజి టూ పిజి విద్యాసంస్థల




బందును విజయవంతం చేయాలని కోరారు.గురవారం జరిగే విద్యాసంస్థల బంద్‌లో విద్యార్థులు, తల్లిదండ్రులు,మేధావులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్షులు వలవోజు శివ,కార్యకర్తలు యండి జావీద్,సిహెచ్ ప్రవీణ్,ఎన్ఎస్‌యుఐ మండల అధ్యక్షులు ఎల్లెంకి రాజేష్,తదితరులు పాల్గొన్నారు.

# నాటిన మొక్కను పరిరక్షించాలి

<u>మునగాల ప్రభాతవార్త:</u>



హరితహారంలో నాటిన మొక్కలను పరిరక్షించాలని హెచ్ఎం సంతోష్ కుమార్ అన్నారు. మండల పరిధిలోని జగన్నాధపురం ప్రాథమిక పాఠశాల ఆవరణలో హరితహారం చేటప్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మొక్కల పరిరక్షణతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుంది అన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పచ్చని చెట్లను పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భరత్ బాబు, లక్ష్మి, చంద్రజ్యోతి, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో క్లీన్ అండ్ గ్రీన్

<u>చౌటుప్పల్, జూలై 3 ప్రభాతవార్త</u>
డా॥శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ జయంతి, వర్ధంతి పక్షోత్సవాల్లో భాగంగా చౌటుప్పల్ బిజెపి మండలం, మున్సిపల్ కమిటీల ఆద్వర్యలో స్థానిక బస్టాండ్ పరిసర ప్రాంతల్లో, సర్వీజు రోడ్లల్లో బుధవారం క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పోలోజు శ్రీధర్ బాబు, బిజెపి మండల, పట్టణ కమిటీల అధ్యక్షులు చినుకని మల్లేశం, కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, రామనగోని శంకర్, బిక్షం, ముత్యాల భూపాల్‌రెడ్డి, పాలకుర్ల జంగయ్య, దాసోజు భిక్షమాచారి, ఆలె చిరంజీవి, ఉబ్బు బుచ్చయ్య, కాసుల వెంకటేశం, గోశిక పురుషోత్తం, బడుగు కృష్ణ, కట్ట కృష్ణ, కడగంచి శ్రీనివాస్, బుడ్డ సురేష్, నల్ల శివప్రసాద్, కానుగు కొండల్, శ్రీశైలం, భాను ప్రకాష్, గోశిక నరసింహా, బడుగు ధనుంజయ్య తదితరులున్నారు.






# ఇకపై గ్రామస్థాయిలో ప్రజావాణి

..ఎంపిడివో సుజాత

<u>చింతపల్లి,3జులై,ప్రభాతవార్త:</u>
గ్రామస్థాయిలో ప్రతి గురువారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తామని ఎంపిడివో సుజాత బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.మండల పరిషత్ కార్యాలయంలో ప్రతి సోమవారం అదేవిదంగా గ్రామ స్థాయిలో ప్రజావాణి కార్యక్రమం గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో ప్రతి గురువారం ఉదయం 9 గంటలనుండి 12 గంటల వరకు నిర్వహించబడుతుందని, గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# సిఎం సహాయనిధి చెక్కులు అందజేత

<u>మునుగోడు,3జులై,ప్రభాతవార్త:</u>



మునుగోడు పట్టణానికి చెందిన లబ్దిదారులకు సిఎం సహాయనిధినుండి మంజూరు అయిన చెక్కులను బుధవారం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో వారికి అందజేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు సాగర్ల లింగస్వామి, మాజీ సర్పంచులు పాల్వాయి చెన్నారెడ్డి,మిర్యాల వెంకన్న, యువజన కాంగ్రెస్ మాజీ జిల్లా అధ్యక్షుడు పాల్వాయి జితేందర్‌రెడ్డి, మాజీ కోఆప్షన్ నెంబర్ ఎండి అన్వర్, సాగర్,గ్రేగోరి,ఈద పవన్ ,తదితరులు పాల్గొన్నారు.

# జనహృదయనేతకు జన్మదిన శుభాకాంక్షలు

**భారీగా తరలివచ్చి శుభాకాంక్షలు తెలిపిన ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు**



**దేవరకొండ, జులై 03, ప్రభాతవార్త:** ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా దేవరకొండకు విచ్చేసిన ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపేందుకు నియోజకవర్గంలో వివిధ మండలాలకు చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున దేవరకొండ పట్టణానికి తరలి వచ్చి స్థానిక మీనాక్షి సెంటర్ వద్ద భారీ గజమాలతో స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే నివాసంలో పార్టీ శ్రేణులు పాల్గొని కేక్‌కట్ చేశారు. నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తూ అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగుతున్న జనహృదయనేత జన్మదిన వేడుకల నేపథ్యంలో పార్టీ శ్రేణులు ఆయన నివాసానికి చేరుకొని శాలువాలు కప్పి ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కాగా తన పుట్టినరోజును పురస్కరించుకొని శుభాకాంక్షలు తెలిపిన పార్టీ నేతలు, అభిమానులు, శ్రేయోభిలాషులకు ఎమ్మెల్యే బాలు నాయక్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిని వంద పడకలుగా మార్చాలి

రామన్నపేట, జూలై3 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని వంద పడకల హాస్పిటల్‌గా మార్చి వెంటనే నూతన భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాని సి.పి.యం జిల్లా కార్యదర్శి ఎం.డి జహంగీర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుదవారం స్దానిక ప్రభుత్వ ఆసుపత్రిలోని సమస్యల పరిష్కారం కోసం పార్టీ తలపెట్టిన పోరుబాటలో భాగంగా ఆసుపత్రిని నాయకుల బృందంతో పరిశీలించారు. గత ప్రభుత్వం యాభై పడకలకు వేసిన శిలాఫలకానికి నల్లవస్త్రాన్ని కప్పి తమ నిరసనను వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గతంలో తాలూకా కేంద్రంగా ఉన్నప్పుడు ఆరు మండలాల ప్రజలకు వైద్య సేవలు అందించిన ప్రభుత్వ ఆసుపత్రి నేడు సమస్యలకు నిలయంగా మారిందని, పెచ్చులూడుతూ శిధిలావస్దకు చేరిన బవనం ప్రమాదపుటంచుల్లో ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీచేసి ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు.ఈ కార్యక్రమంలో మేక



అశోక్‌రెడ్డి, జెల్లెల పెంటయ్య, బొడ్డుపల్లి వెంకటేశం, వైస్ ఎం.పి.పి నాగటి ఉపెందర్,కూరెళ్ళ నర్సింహాచారి, గాదె నరెందర్, బోయిని ఆనంద్, బల్గూరి అంజయ్య, మీర్‌ఖాజా అలీ, బడుగు రమేష్, ఎర్రోళ్ళ లక్ష్మమ్మ, గన్నెబోయిన విజయభాస్కర్, అంబటి రవీందర్‌రెడ్డి, బావండ్లపల్లి సత్యం పాల్గొన్నారు.

# రైతుల పక్షపాతి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

### చైర్మన్ నంధ్యాల భిక్షంరెడ్డి



**రామన్నపేట, జూలై3 ప్రభాతవార్త** రైతుల పక్షపాతి రేవంత్‌రెడ్డి ప్రభుత్వమని సింగింల్విండో చైర్మన్ నంధ్యాల భిక్షంరెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతుభరోసా పథకం అమలు తీరుపై రైతుల అభిప్రాయ సేకరణలో భాగంగా బుదవారం స్దానిక ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రస్తుత కాంగ్రేస్ ప్రభుత్వ హయాంలో రైతులు వ్యవసాయ రంగంలో అభివృద్ధి చెందుతారని, వారి కోసం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అనేక సంకేమ పథకాలు ప్రవేవపెట్టనున్నారని, ఇప్పటికే స్దానిక రైతులు తమ అభిప్రాయాన్ని తెలిపారన్నారు. కొంతమంది రైతులు 10ఎకరాలు కలిగిన రైతులకు రైతుభరోసా ఇవ్వాలని మరికొందరు 5ఎకరాలలోపు ఉన్న వారికి ఇవ్వాలని, ఇంకొందరు 10ఎకరాలలోపు ఉండి సేద్యం చేస్తున్న వారికి రైతు భరోసా ఇవ్వాలని తెలిపినట్లు చెప్పారు. సేకరించిన రైతుల అబిప్రాయాలను ప్రభుత్వానికి నివేదించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎ.డి.ఏ దేవాసింగ్, సి.ఈ.వో జ ంగారెడ్డి, వైస్ చైర్మన్ అంబటి ఉపేంద్రమ్మ, డైరెక్టర్‌లు కన్నెగంటి వెంకటేశ్వరాచారి, నక్కా యాదయ్య సిబ ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.




## ఎంపిపి, ఎంపిటిసిలకు సన్మాన కార్యక్రమం

కేతేపల్లి, జులై 03, ప్రభాతవార్త:



కేతేపల్లి మండలంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ఎంపిపి, ఎంపిటిసిల 5 సంవత్సరాల పదవీకాలం పూర్తి చేసుకున్న సందర్భంగా ఏర్పాటు చేసిన ఆత్మీయ సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొని వారికి శాలువా కప్పి సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపిడివో బి. శ్రీనివాస్‌రావు, జెడ్పిటిసి బొప్పని స్వర్ణలత, వైస్ ఎంపిపి పెద్దబొస్క మాధవి, డిసిఎంఎస్ చైర్మన్ బి. వెంకట్‌రెడ్డి, కేతేపల్లి మండల యంపిపి పెరుమాళ్ళ శేఖర్, మండల ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయాలి

నార్కట్‌పల్లి, జులై 3 ప్రభాతవార్త



బిజెపి కేంద్రీకృత విధానానికి వ్యతిరేకంగా, ప్రభుత్వ విద్యా సంస్థల స్వయం ప్రతిపత్తిని కాపాడడంతో పాటు, అనేక మంది విద్యార్థుల భవిష్యత్తును అగమ్యగోచరంగా మార్చిన ఎన్‌టిఏను రద్దు చేయాలని, విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని అదే విధంగా విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఎన్ఎస్‌యుఐ ఆధ్వర్యంలో నేడు నిర్వహిస్తున్న తెలంగాణ రాష్ట్ర విద్యాసంస్థల బందును జయప్రదం చేయాలని ఎన్ఎస్‌యుఐ మండల అధ్యక్షుడు శ్రీపతి గణేష్ పిలుపునిచ్చారు.

## ప్రజలకు ప్రజాప్రతినిధులకు మధ్య వారధులు పాత్రికేయులు

నార్కట్‌పల్లి, జులై 3 ప్రభాతవార్త

ప్రజలకు ప్రజాప్రతినిధులకు మధ్య వారధులు పాత్రికేయులని వారి సమస్యలను ప్రభుత్వం మరియు ప్రజాత్రినిధులకు అవగతం అయ్యేలా నిరంతరం శ్రమించేవారని, గత ఐదు సంవత్సరాలుగా తమకు అండగా ఉంటూ ప్రజల సమస్యలపై అవగాహన కలిగించడంతో పాటు తాము చేసిన కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్ళడానికి మండల పాత్రికేయులు ఎంతగానో సహకరించారని ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి పాత్రికేయులను అభినందించారు.బుధవారం మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు మరియు సభ్యుల పదవీ కాలం పూర్తి అయిన నేపధ్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళణం కార్యక్రమంలో ఆయన వారిని అభినందించి తమకు సహకరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో మండలంలోని ప్రింట్ ఆండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు , ఎంపిటిసిలు పాల్గొన్నారు.



## లింగస్వామి మృతి పట్ల సంతాపం తెలిపిన పట్టణ అధ్యక్షుడు

నార్కట్‌పల్లి, జులై 3 ప్రభాతవార్త



పట్టణ కేంద్రానికి చెందిన కొప్పు లింగస్వామి గౌడ్ బుధవారం అకాల మరణం చెందారు.కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జెరిపోతుల భరత్ ఆయన పార్థివ దేహానికి పూల మాలలు వేసినివాళులు అర్పించారు.నివాళులు అర్పించిన వారిలో పుల్లెంల లింగయ్య, కొప్పు బాలకృష్ణ, కొప్పు రాము, పుల్లెంల భిక్షం, లింగాల రాములు, కొండ కృష్ణ, అశోక్, యాదయ్య, నర్సింహ్మ, కల్లూరి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## రాజగోపాల్‌రెడ్డికి మంత్రి పదవి రావాలంటూ కాలినడకన తిరుమలకు

చిట్యాల, జులై 03, ప్రభాతవార్త:



మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి మంత్రి పదవి రావాలంటూ చిట్యాల పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు, కనకదుర్గ దేవాలయ కమిటి డైరక్టర్ వనమ నిఖిల్ తిరుపతి నుండి తిరుమలకు కాలినడకన నడిచి స్వామివారిని కోరుకున్నాడు.

## విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయాలి

నార్కట్‌పల్లి, జులై 3 ప్రభాతవార్త



నీట్ అక్రమాలకు నిరసనగా వామపక్ష విద్యార్థి , యువజన సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించే దేశవ్యాప్త విద్యాసంస్థల బందును జయప్రదం చేయాలని సిపిఐ(ఎం) మండల కమిటి సభ్యులు దండు రవి పిలుపునిచ్చారు.బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నీట్ పేపర్ లీకేజికి వ్యతిరేకంఆ విద్యార్థి యువజన సంఘాలు ఆందోళణ చేస్తున్నా పార్లమెంటులో చర్చకు విపక్షాలు పట్టుబడుతున్నా ప్రధాని మోదీకి చిమకుట్టినట్టుకూడా లేదని అందుకే బంద్‌కు పిలుపునిచ్చామని అన్నారు.బిజెపి పాలిత ప్రాంతాలలోనే లీకూజీలు చోటుచేసుకున్నందుకూ ప్రధాని మౌనంగా ఉటున్నారని ఆరోపించారు.అందుకే నేడు తలపెట్టిన బందుకు విద్యార్థులు, యువకులు, తల్లిదండ్రులు , ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## శ్రీనివాస్‌రెడ్డికి ఘన సన్మానం

నార్కట్‌పల్లి, జులై 3 ప్రభాతవార్త



2019 నుండి 2024 వరకు పదవీ కాలాన్ని ఎంతో నిబద్ధతతో చేపట్టి ప్రజల మన్ననలను చూరగొన్నారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బత్తుల ఉషయ్య స్థానిక ఎంపిటిసి పాశం శ్రీనివాస్ రెడ్డిని అభినందించారు. బుధవారం ఎంపిటిసిల పదవీ విరమణ సందర్భంగా ఆయన శ్రీనివాస్‌రెడ్డిని మరియు శాలువాలతో ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కల్యాణలక్ష్మి నిరుపేదలకు వరం : ఎమ్మెల్యే వీరేశం



కట్టంగూర్,జూలై 3,ప్రభాతవార్త

కల్యాణలక్ష్మి నిరుపేద కుటుంబాలపాలిట వరమని నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం పేర్కొన్నారు. బుధవారం స్థానిక పిఆర్ఆర్ ఫంక్షన్‌హాల్‌లో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 96మంది లబ్ధిదారులకు మంజూరైన కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే వీరేశం ముఖ్యఅతిథిగా విచ్చేసి పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు ఆదుకునేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం కల్యాణలక్ష్మి పథకాన్ని అమలు చేస్తుందని గుర్తుచేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం పథకం అందజేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిపి జెల్లా ముత్తిలింగయ్య, మాజీ జడ్పీటిసి, ఎంపిటిసి2 మాద యాదగిరి, మండల తహశీల్దార్ గుగులోతు ప్రసాద్, ఎంపిడిఓ పెరుమాండ్ల జ్ఞానప్రకాశ్‌రావు,మాజీ జడ్పీటిసి, పిసిసి డెలిగేట్ సుంకరబోయిన నర్సింహ, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్యగౌడ్, మాజీ ఎంపిపిలు రెడ్డిపల్లి వెంకటమ్మసాగర్, కొండ లింగస్వామిగౌడ్,గడుసు శంకర్‌రెడ్డి, మిట్టపల్లి శివశంకర్, పెద్ది యాదగిరి, చెరుకు యాదగిరి, గడుసు సుధీర్‌రెడ్డి,మర్రి రాజరత్నం,ముక్కాముల శేఖర్,గద్దపాటి దానయ్య, రెడ్డిపల్లి వీరస్వామి,బండారు ఆనంద్,గట్టిగొర్ల సత్తయ్య,పలువురు ఎంపిటిసిలు,మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## అధికారులు నన్ను బాగు చేయరూ... కృష్ణ,కృష్ణా...

### మెయిన్‌రోడ్డుపై పగిలిన కృష్ణా వాటర్ పైప్‌లైన్
### వృధాగా పోతున్ననీరు.. నిర్లక్ష్య ధోరణిలో అధికారులు

మర్రిగూడ,3జులై,ప్రభాతవార్త:

గత రెండు నెలలుగా మెయిన్ రోడ్డుపై కృష్ణా వాటర్ మెయిన్ పైప్‌లైన్ పగిలిపోయిన నీరు వృధాగా పోతుంది.సంబంధిత అధికారులు పట్టించుకోకపోగా నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్నారని ఫిర్యాదులు చేస్తున్న సంఘటన మండలంలోని ఎరుగండ్ల పల్లి గ్రామం బస్టాండ్ సమీపంలో చోటు చేసుకుంది.గ్రామంలో కృష్ణ వాటర్ సరఫరా అవుతున్న మెయిన్ ట్యాంకులకు ఈ మెయిన్ పైప్‌లైన్ గుండా నీరు సరఫరా కావాలి అయితే సిసి రోడ్డుకు బిటి రోడ్డుకు మద్యలో మెయిన్ పైప్‌లైన్ పగిలిపోయి ప్రతి రోజు ఉదయం నుంచి సాయంత్రం వరకు లీకేజ్ అవుతున్నప్పటికీ అధికారులుగాని ,ప్రజా ప్రతినిధులుగాని ఇప్పటివరకు పట్టించుకోవడంలేదని



అధికారులను కోరుతున్నారు.

గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.పైప్‌లైన్ లీకేజిని చూసుకుంటూ ఆ గ్రామ కార్యదర్శి, ప్రత్యేక అధికారి ప్రతి రోజు గ్రామపంచాయతీకి వెళ్లడం గమనార్హం.అంతేకాకుండా గ్రామంలోని సంబందించిన ప్రభుత్వ ఏజెంట్లు ,అధికారులు కూడా ఆ లీకేజి పైపు దాటి వెళ్లాల్సిందే. పైగా నిర్లక్ష్య ధోరణితో అధికారులు వ్యవహరిస్తున్నారుతప్ప మరమ్మత్తులు చేయడంలో శ్రద్ద చూపడంలేదు. తక్షణమే మరమ్మత్తులు చేపట్టాలని గ్రామస్తులు సంబందిత భగీరథ

## తండ్రికి తలకొరివి పెట్టిన చిన్నారి

### కన్నీళ్లు పెట్టిస్తున్న సంఘటన.. తల్లి తండ్రి మరణంతో అనాదగా మారిన వైనం

హుజూర్‌నగర్‌టౌన్ జూలై 3 ప్రభాతవార్త

తల్లి తండ్రి మరణంతో అనాదగా మారిన ఓ బాలిక ఉదంతం హుజూర్‌నగర్‌లో బుధవారం కనపడింది. పట్టణంలోని ఆటో డ్రైవర్ ఉదారి క్రాంతి కుమార్ భార్య 13 సంవత్సరాల క్రితం ఒక పాపకు జన్మనిచ్చి చనిపోయింది. ప్రస్తుతం ఆ బాలికకు 13 సంవత్సరాలు కాగా పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో 7వ తరగతి చదువుతుంది. అయితే భార్య చనిపోయిన తర్వాత ఉదారి క్రాంతికుమార్(35) ఆ బాధతో మద్యానికి బాని సై భార్య ఆలోచలనతో సరిగా తినక ఆరోగ్యం చెడి చనిపోయాడు. దీంతో చనిపోయిన తండ్రికి అంత్యక్రియలు నిర్వహించే వారు లేక 13 సం వత్సరాల జ్యోత్స్న తలకొరివి పెట్టాల్సి వచ్చింది. బుధవారం హుజూర్‌నగర్ పట్టణంలోని హిందు స్మశానవాటికలో 13 ఏళ్ల ఆ బాలిక తండ్రి ని చివరి చూపు చూస్తూ కన్నీళ్ల పర్యంతమవుతూ తలకొరివి పెడుతున్న సంఘటన చూసిన స్థానికులను కన్నీళ్లు పెట్టించింది.

అనాధ అయిన బాలిక తనకు దిక్కెవరంటూ ఆలోచిస్తూనే తండ్రి అంత్యక్రియలు పూర్తి అయితే చేసింది కానీ రేపటి నుంచి ఆ బాలిక జీవనం అనేది ప్రశ్నార్ధ కంగా మారింది. అయితే ప్రభుత్వం ఈ బాలికను ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



## ప్రభుత్వ పథకాలు ప్రతి గడపకు అందాలి

### సమిష్టి కృషితో అభివృద్ధి
### జెడ్పి చైర్ పర్సన్ గుజ్జా దీపికా యుగంధర్
### చైర్ పర్సన్‌కు ఘన సన్మానం

ప్రభాతవార్త, సూర్యాపేట:

ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందాలని అధికారులు, ప్రజాప్రతినిధులు సమిష్టిగా ప్రత్యేక కృషి చేయాలని జెడ్పి చైర్ పర్సన్ గుజ్జా దీపికా యుగంధర్ అన్నారు. బుధవారం జెడ్పి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశంలో తుంగతుర్తి శాసనషభ్యులు మందుల సామేలుతో కలిసి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. జూలై 4తో పదవి కాలం ముగియనుండడంతో జిల్లాలో జెడ్పి నిధులతో ద్వారా చేపట్టిన పలు పథకాలు, కార్యక్రమాలు ఈ సందర్భంగా వివరించారు. సమావేశంలో భాగంగా తుంగతుర్తి శాసనసభ్యుల మందుల సామేలు మాట్లాడుతూ.. ప్రభుత్వం విద్య, వైద్యం, వ్యవసాయం, నీటి పారుదల రంగాలపై ప్రత్యేక దృష్టి సారించిందని, ప్రభుత్వ పథకాలు చివరి గ్రామానికి అందాలని అధికారులు ఆదిశగా ప్రజా ప్రతినిధులుతో కలిసి సమిష్టిగా కృషి చేయాలని అన్నారు. సమావేశంలో భాగంగా జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడుతూ.. జిల్లా అభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమిష్టి కృషితో అభివృద్ధి సాధ్యమని అన్నారు. గురువారంతో సభ్యులు చేపట్టిన పదవి కాలం ముగియడంతో జిల్లా అభివృద్ధికి తమ వంతు కృషి చేసిన జడ్పీటీసీలు, ఎంపీపీలకు అభినందనలు తెలిపారు. తదుపరి జెడ్పి చైర్ పర్సన్ గుజ్జ దీపికా యుగంధర్‌ను తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు, జిల్లా కలెక్టర్ పుష్పగుచ్చాలు అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో జెడ్పి వైస్ చైర్మన్, డీసీఎంఎస్ వెంకట్ రెడ్డి, గోపగాని వెంకట నారాయణ గౌడ్, సీఈఓ అప్పారావు, పిడి మధుసూదన్ రాజు, విద్యుత్ శాఖ ఎస్‌సి పాల్ రాజ్, మిషన్ భగీరథ ఎస్‌సి వెంకటేశ్వర్లు, జిల్లా అధికారులు, జడ్పీటీసీలు, ఎంపీపీలు తదితరులు పాల్గొన్నారు.





## ప్రజల సమస్యల పరిష్కారంలో ముదుండాలి

### ఎమ్మెల్యే వేముల వీరేశం



రామన్నపేట, జూలై3 ప్రబాతవార్త

ప్రజా క్షేత్రంలో ఉంటున్న నాయకులకు పదవులు శాశ్వతం కాదని, పదవులు లేకున్నా ప్రజల సమస్యల పరిష్కారంలో ముందుండాలని స్దానిక ఎమ్మెల్యే వేముల వీరేశం సూచించారు. ఎం.పి.పి, జెడ్పీ.టీ.సి, వైస్ ఎం.పి.పి, ఎం.పి.టీ.సి పదవీకాలం పూర్తి చేసుకున్న సందర్భంగా బుదవారం స్దానిక ఎం.పి.డి.వో కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సన్మాన సమావేశంలో ఎమ్మెల్యే ముఖ్య అతిదిగా పాల్గొని మాట్లాడారు. ప్రజాప్రతినిధులు ప్రజలతో మమేకమై నిత్యం ప్రజల సమస్యలపై చిత్తశుద్ధితో పరిష్కరించేలా చూడాలని, సమస్యల పరిష్కారంలో తనను ఎప్పుడైనా సంప్రదించవచ్చని తెలిపారు. నాయకులు ప్రజలకు సేవకులు మాత్రమేనని, వారికి అందుబాటులో ఉంటూ సేవచేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు లాల్‌బహదూర్, ఎం.పి.డి.వో యాకూబ్ నాయక్, ఎం.పి.పి పూసబాలమణిబాలనర్సయ్య, జెడ్పీ.టి.సి పున్న లక్ష్మీజగన్‌మోహన్, వైస్ ఎం.పి.పి నాగటి ఉపేందర్, ఎం.పి.టి.సిలు ఎం.డి రేహాన్, వనం హర్షిణీచంద్రశేఖర్, తిమ్మాపురం మహేంధర్‌రెడ్డి, బడుగురమేష్, మాడూరి జ్యోతి, కాంగ్రేస్ పార్టీ మండల అద్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, నాయకులు గంగుల రాజిరెడ్డి, పూస బాలకిషన్, జినుకల ప్రభాకర్, గుత్తా నర్సిరెడ్డి, ఎం.డి అక్రం, జెల్లా వెంకటేశం, రామిని రమేష్, కొమ్ము శేఖర్ పాల్గొన్నారు.

## మండల అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తా - ఎమ్మెల్యే

నార్కట్‌పల్లి, జులై 3 ప్రభాతవార్త

నార్కట్‌పల్లి మడంల అభివృద్ధికి జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సహకారంతో పూర్తి కృషి చేస్తానని నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం అన్నారు.బుధవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపిటిసిల పదవీ కాలం పూర్తి అయిన సందర్భంగా ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళణంలో ఆయన పాల్గొని మాట్లాడారు.ముందుగా ఐదు సంవత్సరాలుగా పరిపాలనా వ్యవహారాలలో అధికారులకు, ప్రజలకు సమన్వయకర్తలుగా పని చేస్తూ సుపరిపాలన అందించేందుకు కృషి చేసిన ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి, ఎంపిటిసిలకు ఆయన అభినందనలు తెలుపుతూ ఘనంగా సన్మానించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి చర్యలు చేపడుతున్నామని, నార్కట్‌పల్లి, అమ్మనబోలు గ్రామాలలో రోడ్ల వెడల్పు, సెంట్రల్ లైటింగ్ వంటి పలు అభివృద్ధి కార్యక్రమాలకు 500 కోట్లకు ప్రతిపాదనలు పంపగా 250 కోట్లు మంజూరు కానున్నట్లు ఆయన తెలిపారు.అదే విధంగా మండలంలోని అన్ని గ్రామ పంచాయితీలలో కూడా మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.అధికారులు ప్రజలతో మమేకమయి వారి సమస్యలను తెలుసుకుంటూ పరిష్కరించడానికి కృసి చేయాలని కోరారు.కార్యక్రమంలో ఎంఆర్ఓ వెంకటేశ్వర్లు, ఎంపిడిఓ , ఎంఈఓ, అన్ని శాఖల అధికారులు, వైస్ ఎంపిపి కల్లూరి యాదగిరి, ఎంపిటిసిలు పుల్లెంల ముత్తయ్య, పాశం శ్రీనివాస్ రెడ్డి, ఉంద్రభాగ్యమ్మ లింగారెడ్డి, తదితర ఎంపిటిసిలు, మాజి సర్పంచ్లు,స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# చకిలం శ్రీనివాస్‌రావు సేవలు చిరస్మరణీయం

## మున్సిపల్ చైర్మన్ భార్గవ్

**మిర్యాలగూడ, జూలై 3 ప్రభాతవార్త**

మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సర్ధార్ చకిలం శ్రీనివాస్‌రావు(పంతులు) సేవలు చిరస్మరణీయమని మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ అన్నారు. బుధవారం శ్రీనివాస్‌రావు 29వ వర్ధంతి వేడుకలను నిర్వహించి అయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తన తండ్రి ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు తిరునగరు గంగాధర్‌తో శ్రీనివాస్‌రావుకు ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. 1983లో మిర్యాలగూడలో కాంగ్రెస్ అభ్యర్థిగా శ్రీనివాస్‌రావు విజయానికి తమ కుటుంబంతో పాటు పార్టీ శ్రేణులు ఎంతో కష్టపడ్డారన్నారు. అనంతరం శ్రీనివాస్‌రావు కుమారులు చకిలం అనిల్‌కుమార్, సునీల్‌కుమార్‌లు మాట్లాడుతూ నల్లగొండ జిల్లాలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడంతో పాటు, పేదల పక్షాన ఎన్నో పోరాటాలు చేశారన్నారు. అనంతరం స్థానిక ఏరియా అసుపత్రిలో అల్పాహారం, మున్సిపల్ కాంప్లెక్స్‌లో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పగిడి రామలింగయ్యయాదవ్, మాజీ మున్సిపల్ చైర్మన్ మెరుగు రోశయ్య, సీనియర్ నాయకులు రంగారావు, కౌన్సిలర్లు మల్గం రమేష్, ఉదయ్‌భాస్కర్‌గౌడ్, నాయకులు ఎండి ఖాదర్, బొలిశెట్టి గంగాధర్(తిలక్), మధు, గోవింద్‌రెడ్డి, లింగారెడ్డి, దుర్గారావు, వంశీ, రమేష్, కృష్ణ, కొంక శ్రీను, అంజయ్య, రమేష్, బాజ్జీ,కొండలు, శ్రీను, నాగేందర్, కోల వెంకన్న, కోల నాగరాజు, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.





# గ్రామాల్లో మౌళిక సదుపాయాల కల్పనే ప్రభుత్వ లక్ష్యం;

## స్దానిక ఎమ్మెల్యే వేముల వీరేశం



**రామన్నపేట, జూలై3 ప్రభాతవార్త**

రాష్ట్రంలోని ప్రతీ గ్రామంలో ప్రజల సౌకర్యార్ధం మౌళిక సదుపాయాలను సమకూర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్దానిక ఎమ్మెల్యే వేముల వీరేశం స్పష్టం చేశారు. బుదవారం మండలంలోని ఇస్కిళ్ళ గ్రామంలో ఎస్.డి.ఎఫ్ నిధులనుండి మంజూరైన 6లకల రూపాయల వ్యయంతో నిర్మించనున్న సి.సి రోడ్డు పనులను ఆయన ప్రారంభించారు. అలాగే కక్కిరేణిలో 6లక్షల రూపాయలతో ఏర్పాటు చేయనున్న సి.సి రోడ్డు పనులకు, ఎన్నారంలో 6లక్షలు, పల్లివాడలో 6లక్షలు, దుబ్బాకలో 5లక్షల రూపాయల నిధులతో నిర్మించనున్న సి.సి రోడ్ల పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజాపాలనను అన్ని వర్గాల ప్రజలు ఆహ్వానిస్తున్నారని, ఎన్నికల ముందు ప్రజలకిచ్చిన ఆరు గ్యారెంటీలను అమలుచేసే దిశగా ప్రభుత్వం ముందుకు కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.పి.పి పూస బాలమణిబాలనర్సయ్య, జెడ్పీ.టీ.సి పున్న లక్ష్మీజగన్‌మోహన్, సింగిల్విండో చైర్మన్ నంద్యాల భికంరెడ్డి, గంగుల రాజిరెడ్డి, ఎం.పి.టి.సిలు వనం హరి ష్ణీచంద్రశేఖర్, ఎం.డి రేహాన్, తిమ్మాపురం మహేంధర్‌రెడ్డి, మాదూరి జ్యోతి, ఎం.పి.డి.వో యాకూబ్‌నాయక్, నాయకులు పూస బాలకిషన్, గుత్తా నర్సిరెడ్డి, రామిని రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# నియోజవకర్గ అభివృద్దే లక్ష్యం

## ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

**బీబీనగర్, జూలై 3 ప్రభాతవార్త**


భువనగిరి నియోజవకర్గ అభివృద్దే లక్ష్యంగా నిరంతరం పాటుపడుతున్నామని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. బీబీనగర్ మండల కేంద్రంలో శ్రీయాం కంపెనీ సౌజన్యంతో నిర్మించిన అంగన్‌వాడి భవనం, యూత్ భవనం, జిమ్, మున్నూరు సంఘం భవన ప్రహరిగోడ నిర్మాణ పనులకు ఆయన బుధవారం శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదేళ్ల కాలంలో బీబీనగర్ అభివృద్దిలో భాగస్వాములూన ఎంపిటిసి, జెడ్పీటిసి పదవి కాలం ముగిసిన నేపధ్యంలో వారికి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీలు వేరైనా ఈ ప్రాంత అభివృద్ధికి అందరం భాగస్వాములు కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి యర్కల సుధాకర్‌గౌడ్, జెడ్పీటిసి గోళి ప్రణిత పింగల్‌రెడ్డి, ఎంపిటిసిలు టంటం నరేందర్‌రెడ్డి, టంటం భార్గవ్, కో-ఆప్షన్ సభ్యులు ఎండి.అక్బర్, కాంగ్రెస్ నాయకులు పోటోళ్ల శ్యామ్‌గౌడ్, పంజాల పెంటయ్యగౌడ్, మల్లగారి శ్రీనివాస్‌గుప్తా, సందిగారి బస్వయ్య, నారగోని మహేష్, బెండ ప్రవీణ్, శ్రీయాం కంపెనీ జిఎం సూర్యదేవర శ్రీనివాసరావు, ఏజిఎం జివి ప్రసాద్ రాజు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన జెడ్పీ చైర్మన్ సందీప్‌రెడ్డి..

బీబీనగర్ మండల కేంద్రంలో జిల్లా పరిషత్ 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.6.50 లక్షలతో పైపు కల్వర్టు నిర్మాణ పనులకు, నెమురగొమ్ముల గ్రామంలో జెడ్పీ 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.5 లక్షలతో బిసి కమ్యూనిటి హాల్ మిగులు పనులకు, జమీలాపేటలోని ఉన్నత పాఠశాల అదనపు గది నిర్మాణ పనులను బుధవారం జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడి ్డ ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో ఎంపిపి యర్కల సుధాకర్‌గౌడ్, జెడ్పీటిసి గోళి ప్రణిత పింగల్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ మెట్టు శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిడిఓ శ్రీనివాస్‌రెడ్డి తదితరులున్నారు.



# తహసిల్దార్ కార్యాలయంను సందర్శించిన జిల్లా కలెక్టర్



**ఆలేరు ప్రభాతవార్త:**

ఆలేరు పట్టణ కేంద్రంలో స్థానిక తహసిల్దార్ కార్యాలయంను బుధవారం జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే సందర్శించారు. ఈ సందర్భంగా ధరణి పెండింగ్‌లో ఉన్న ధరణి రిజిస్ట్రేషన్‌లను పరిశీలించి, వారి వెంట పి.శ్రీనివాస్ ధరణి దరఖాస్తులను, పెండింగ్ లేకుండా సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు.

# ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగపరచుకోవాలి



**చిట్యాల, జులై 03, ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగపరచుకోవాలని యున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్‌రెడ్డి అన్నారు. బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా చిట్యాల పురపాలక సంఘంలో ప్రతి గురువారం వార్డుల వారిగా ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు ఎలాంటి సమస్యలు ఉన్న ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉదయం9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు అన్ని వార్డులో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించాలని మున్సిపల్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కూరెళ్ళ లింగస్వామి, కౌన్సిలర్లు బెల్లి సత్తయ్య, కోనేటి కృష్ణ, రెముడాల లింగస్వామి, కోషన్ నెంబర్లు పాటి మాధవరెడ్డి, వార్డు ఆఫీసర్లు పాల్గొన్నారు.

# బిసిల అభివృద్ధికి పెద్దపీట

**నార్కట్‌పల్లి, జులై 3 ప్రభాతవార్త**

ప్రజా ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్టంలోని బిసిల అభివృద్ధికి పెద్ద పట వేస్తుందని నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం అన్నారు.బుధవారం మండల కేంద్రంలోని గౌడ సంఘం భవనాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు.బిసిల సంక్షేమానికి ప్రభుత్వం చర్యలు చేపడుతుందని, నియోజకవర్గంలోని అన్ని మండలాలో బిసి అభివృద్దికి అవసరమైన అన్ని నిధులను జిల్లా మంత్రి కోమటిరెడ్డి అండతో కేటాయించడానికి కృషి చేస్తానని అన్నారు.కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి, మాజి జడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య, సట్టు సత్తయ్య, దూదిమెట్ల స్రవంతి వెంకన్న, జెరిపోతుల భరత్, వడ్డెగోని నర్సింహ్మా, పుల్లెంల ముత్తయ్య కుల సంఘం నాయకులు, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, పలు పార్టీల నాయకులు కార్యకర్తలు ,గ్రామస్థులు పాల్గొన్నారు.



# పంటల నమోదును పారదర్శకంగా నిర్వహించాలి

## జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ కుమార్

**మాడ్గులపల్లి ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో చేపట్టిన పంటల నమోదు ప్రక్రియను వ్యవసాయశాఖ అధికారులు పారదర్శకతను పాటించి సకాలంలో పూర్తిచేయాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పి.శ్రవణ్ కుమార్ అన్నారు. బుధవారం మాడ్గులపల్లి మండలం కుక్కడం గ్రామంలో చేపట్టిన పంటల నమోదు ప్రక్రియను ఆయన పరిశీలించారు. రైతులు వ్యవసాయశాఖ అధికారుల సలహాలు సూచనలు పాటించి పంటల సాగులో రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి సేంద్రియ విధానంలో వ్యవసాయ సాగుకు ముందుకు రావాలన్నారు. సేంద్రియ పంటల సాగుతో పెట్టుబడి తగ్గడమే కాకుండా అధిక దిగుబడి సాధించవచ్చునని ఆయన సూచించారు. మండలంలో చేపట్టిన పంటల సాగు నమోదు ప్రక్రియను పూర్తి పారదర్శకతతో ఎలాంటి వివక్షతకు చావులేకుండా సర్వే నంబర్ వారిగా నమోదు చేసి సకాలంలో పూర్తి చచేయాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ధీరావత్ సైదానాయక్, వ్యవసాయ విస్తరణ అధికారి పార్వతి, రైతులు పాల్గొన్నారు.



# సామాజిక బాధ్యతతో వార్డు అభివృద్ధికి కృషి చేస్తా



### -వార్డు కాంగ్రెస్ ఇంచార్జి మహమ్మద్ అలీమ్

మిర్యాలగూడ, జూలై 3 ప్రభాతవార్త

ప్రజాసేవకు పదవులు అక్కర్లేదని, సేవ చేయాలనే సంకల్పం, సామాజిక స్పృహ కలిగిన తాను ప్రజలతో మమేకమై ప్రజా భాగస్వామ్యంతో నిస్వార్థంగా వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని సామాజిక కార్యకర్త, 47వ వార్డు కాంగ్రెస్ ఇంచార్జి మహమ్మద్ అలీమ్ అన్నారు. బుధవారం స్థానికంగా అయన మాట్లాడుతూ వార్డులో అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి కనీస అవసరాలను తీరుస్తూ, ప్రభుత్వ పథకాలకువారి తరుపున దరఖాస్తు చేయడంతో పాటు ప్రభుత్వ కార్యాలయంలో తమ సొంత ఖర్చులతో ప్రజల సమస్యలను తీరుస్తున్నానని, వారి అదరాభిమానాలతో వార్డులోని అన్ని కుటుంబాల్లోని సభ్యుడిగా మమేకమైనన్నారు. విద్యార్థులకు, నిరుద్యోగులకు అవసరమైన ప్రభుత్వ సర్టిఫికెట్లు ఇప్పించడతో పాటు, ప్రభుత్వ ప్రాధామ్యాలైన గృహలక్ష్మి, మహాలక్ష్మి, చేయూత తదితర పథకాలను అర్హులకు అందించేందుకు వారి తరుపున దరఖాస్తుల ఖర్చులను సైతం తాను భరిస్తున్నానన్నారు. అదే విధంగా వార్డులో అపదలో ఉన్న ప్రతి ఒక్కరికి అండగా ఉంటూ వారికి మనోధైర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. చిన్నపాటి స్వయం ఉపాధి ద్వారా అర్థిక వనరులు సమకూర్చుకుంటున్న తాను అందుబాటులో ఉండి వార్డు ప్రజల ఇబ్బందులు తీరుస్తున్నట్లు తెలిపారు. తన సామాజిక సేవలు గుర్తించి స్థానిక వార్డు ప్రజలు అశీర్వదించి అవకాశం ఇస్తే నిస్వార్థ ప్రజాసేవకుడిగా సేవలందిస్తానన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పోస్టల్ వర్కర్స్ దినోత్సవం

నేరేడుచర్ల జూలై 3 ప్రభాతవార్త

నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం పోస్టల్ వర్కర్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. స్థానిక పోస్టాఫీస్‌లోని వర్కర్స్ వినాయక్ మనోజ్ అశ్వినిలను శాలువాలతో, పూలమాలలతో, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అద్యక్షులు జిలకర రామస్వామి, జోన్ చైర్మన్ చల్లా ప్రభాకర్‌రెడ్డిలు మాట్లాడుతూ దశాబ్దాలుగా పోస్టాఫీస్‌లోని వర్కర్స్ మారుమూల ప్రాంతాల్లో చేస్తున్న సేవలు అమోఘమని అదేవిదంగా సేవే మార్గంగా లయన్స్ క్లబ్ పని చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి గుండ్రెడ్డి సైదిరెడ్డి, క్లబ్ ఉపాధ్యక్షులు గుండా సత్యనారాయణ, క్లబ్‌సభ్యులు చిత్రం విశ్వనాద్ పాల్గొన్నారు.




## ఎంబిసి కాలువ పనులు త్వరగా పూర్తి చేయాలి

హుజూర్‌నగర్‌రూరల్ జూలై 3 ప్రభాతవార్త




నాగార్జునసాగర్ ఎడమ కాలువ ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ పరిధిలోని మట్టపల్లి మేజర్ వరకు జరుగుతున్న లైనింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలని జడ్పీటిసి కొప్పుల సైదిరెడ్డి అన్నారు. బుదవారం ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ లింగగిరి మేజర్ వద్ద జరుగుతున్న కాలువ లైనింగ్ పనులను ఇరిగేషన్ డీఈ భిక్షంతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా జడ్పీటిసి సైదిరెడ్డి మాట్లాడుతూ రైతులు పంటలు సాగు చేసే సమయం ఆసన్నమైందని కాబట్టి కాలువ పనులలో ఎటువంటి జాప్యం లేకుండా త్వరగా పూర్తి చేయాలని అన్నారు. రైతు పక్షపాతి అయిన బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నాగార్జునసాగర్ ఎడమ కాలువ పరిదిలోని ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ ఆధునీకరణ కోసం నిదులు కేటాయించినట్లు తెలిపారు. కాలువల ఆధునీకరణ వల్లన కాలువ చివరి భూముల వరకు నీరందించే అవకాశం ఉందన్నారు.

## ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్థంభం

### బ్యాంకు వినియోగదారులకు ఇబ్బందులు

హుజూర్‌నగర్‌టౌన్ జూలై 3 ప్రభాతవార్త




హుజూర్‌నగర్ పట్టణంలోని మిర్యాలగూడ రోడ్డులో యూనియన్ బ్యాంకు (ఆంధ్రా బ్యాంకు) సమీపంలో ఉన్న విద్యుత్ స్తంభం ప్రదాన రహ దారిపై ప్రమాదకరంగా ఉంది. దీంతో బ్యాంకుకు వచ్చే వినియోగదారులతోపాటు ప్రయాణీకులకు ఈ స్తంభం ఇబ్బందికరంగా ఉండి వారుఇబ్బందులు పడుతున్నారు. నిత్యం రద్దీగా ఉండే ఈ రహదారిలో ట్రాన్స్‌ఫార్మర్‌కు దగ్గరలో వేయాల్సిన విద్యుత్ స్థంబాన్ని 5 అడుగులు రోడ్డు ముందు భాగంలో ఏర్పాటు చేయడంతో రోడు ప్రమాదాలుజరిగే అవకాశం కూడా ఉంది. మున్సిపల్, విద్యుత్ అధికారులు ఈ విషయంలో స్పందించి విద్యుత్ స్థంభాన్ని వెనక్కు జరిపించాలని పలువురు కోరుతున్నారు. ఈ విషయంలో స్థానికులు ఎన్నోసార్లు అధికారులకు వినతిపత్రంఇచ్చినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# ఉపాది కూలీలకు ప్రమాద భీమా సౌకర్యం కల్పించాలి

హుజూర్‌నగర్‌టౌన్ జూలై 3 ప్రభాతవార్త

ఉపాధి హామీ పథకంలో పని చేసే గ్రామీణ కూలీలకు ప్రమాద భీమా సౌకర్యం కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్య దర్శి ధూళిపాల దనుంజయనాయుడు అన్నారు. బుదవారం ఉపాది హామీ కూలీల సంక్షేమం కోసం ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతూపలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని నాయకులతో కలిసి ఆర్డీవో వీ.శ్రీనివాసులుకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పని చేస్తున్న కూలీలు ప్రమాద వశాత్తు మరణిస్తే రూ.25 లక్షలు, అంగవైకల్యం సంభవిస్తే రూ.10 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామీణ పేదలకు ఉపాదిని కల్పిస్తున్న ఉపాధి హామీ పథకం ఎత్తివేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నుతుందని అలాంటి చర్యలు మానుకోవాలన్నారు. ఉపాధి హామీ కూలీ రూ.600లు పెంచి 200 రోజులు పని కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జి ల్లా నాయకులు కంబాల శ్రీనివాస్, పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, నాయకులు రావుల సత్యం, జడ వెంకన్న, అమరారపు పున్నయ్య, సారెడ్డి పాపిరెడ్డి, దొంతగాని సత్యనారాయణ, జక్కుల రమేష్, కొట్టు బాబు, జక్కుల రమణ తదితరులు పాల్గొన్నారు.






## డిఈ శ్రీనివాస్‌కు ఘన సన్మానం

మిర్యాలగూడ, జూలై 3 ప్రభాతవార్త



మిర్యాలగూడ విద్యుత్ డిఈగా నూతనంగా ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన ఏ.శ్రీనివాస్‌ను బుధవారం తెలంగాణ పవర్ డిప్లమా ఇంజనీర్స్ అసోసియేషన్ అధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. అనంతరం మర్యాదపూర్వకంగా జరిగిన కార్యక్రమంలో డి.శ్రీనివాస్‌కు పూలమాల, పుష్పగుచ్ఛంఅందించి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినియోగదారులకు నాణ్యమైన, మెరుగైన విద్యుత్‌సేవలందించేందుకు క్షేత్రస్థాయి సేవలందించేందుకు క్షేత్రస్థాయి సిబ్బందిని సమన్వయంగా చేసుకుంటూ ముందుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలోజిల్లా అర్గనైజింగ్ సెక్రటరీ కె.సీతారామారావు, ఎఈలు వెంకట్‌రెడ్డి, ఎస్.వెంకటేశ్వర్లు, అమర్‌సింగ్‌నాయక్, సబ్ ఇంజనీర్‌లు గోపికృష్ణ, నర్సింహ్మాచారితదితరులు పాల్గొన్నారు.

# విద్యా సంస్థల బంద్ విజయవంతం చేయాలి

### -ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు సైదానాయక్

మిర్యాలగూడ, జూలై 3 ప్రభాతవార్త



నీట్ పరీక్ష లీకేజి, నెట్‌రద్దు చేసి బిజెపి ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటమడుతుందని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు సైదానాయక్ అన్నారు. బుధవారం మిర్యాలగూడలో ఏర్పాటు చేసిన సమావేశంలో అయన మాట్లాడుతూ ప్రైవేట్, కార్పొరేట్ ఫీజులునియంత్రణ, పాఠశాలల వేత ఉపసంహారణ, నీట్ ప్రశ్నపత్రాల లీక్ బాధ్యులపై కఠిన చర్యలు తదితర డిమాండ్లతో ఈనెల 4న దేశవ్యాప్తంగావిద్యాసంస్థల బంద్ చేపడుతున్నట్లు పేర్కొన్నారు. బంద్ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వదూద్, పతాని శ్రీను,జగన్, సంపత్, సుమాన్, నగేష్‌బాబు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## వార్డుల్లో సమస్యలు పరిష్కరించాలని వినతి

మిర్యాలగూడ, జూలై 3 ప్రభాతవార్త



మిర్యాలగూడ పట్టణంలోని కాంగ్రెస్ కౌన్సిలర్లు ప్రతినిధ్యం వహిస్తున్న వార్డుల్లో అభివృద్ధి పనులు వేగవంతం చేయడంతో పాటు పారిశుద్ధ్యచర్యలు చేపట్టాలని కోరుతూ మిర్యాలగూడ మున్సిపల్ కమిషనర్ యూసుఫ్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. పాలకవర్గ అజెండాలో ప్రతిపధితఅన్ని అంశాలను చేర్చాలని కోరారు. వినతిపత్రాన్ని ఇచ్చిన వారిలో కౌన్సిలర్లు దేశిడి శేఖర్‌రెడ్డి, ముదిరెడ్డి నర్సిరెడ్డి, రామకృష్ణ, క్రికెటర్ జాని,జావిద్, పందిరి అనిత, 25వ వార్డు ఇంచార్జి గోదాల జానకిరాంరెడ్డి, నాయకులు మొయిజ్, చల్లా వెంకన్నయాదవ్, శ్రీనివాస్, అబ్దుల్లా,బెజ్జం నాగరాజు, యూత్ కాంగ్రెస్ నాయకులు కోదాటి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాల మౌలిక సదుపాయాల కల్పనే ప్రభుత్వం ధ్యేయం

### జెడ్పీటిసి భారతి

త్రిపురారం,3జులై,ప్రభాతవార్త:





గ్రామీణ ప్రాంతాల సత్వర సమగ్రాభివృద్ధి,మౌలిక వసతుల కల్పనే ప్రభుత్వం ధ్యేయమని జెడ్పీటిసి భారతి అన్నారు.బుధవారం మండలంలోని వస్రాం తండాలో 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబందించి రూ.20 లక్షల ఉపాధిహామి నిధులతో నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని ఎంపివో కోడిరెక్క రాజేందర్, మండల పశువైద్యాధికారి, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి డాక్టర్ శశికళతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన పేరుతో 6 గ్యారెంటీల అమలుతోపాటు రైతులు, సబ్బండ వర్గాల సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. అనంతరం జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గోపగాని మాధవి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ధనావత్ భాస్కర్ నాయక్‌లు మాట్లాడుతూ ప్రజా పాలన ద్వారా ప్రభుత్వం ప్రజలకు చేరువఅవుతుందని , అందులోభాగంగానే ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందన్నారు. అనంతరం గ్రామస్తులు,నాయకులు అధికారులను, అనధికారులను సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎంపిటిసిలు బహునూతల రమాదేవి, గట్టు యాదగిరి, ఎఎంసి మాజి చైర్మన్‌లు మర్ల చంద్రారెడ్డి,నరేందర్,జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మైలారుశెట్టి సైదయ్య, నాయకులు రాంచంద్రయ్య,అనంతరెడ్డి, గోపగాని శ్రీనిఎ ాస్(బా చి)పద్మ,వెంకట్రామ్,ఏఈ గార్లపాటి వెంకట్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి అమిరెడ్డి జ్యోతి,తదితరులు ఉన్నారు.

# దళిత ఎమ్మెల్యేపై నిరసనలు తెలపడం సిగ్గుచేటు

### ఎంఆర్‌పిఎస్ మండల అధ్యక్షుడు నకిరేకంటి మధు

నూతనకల్,3జులై,ప్రభాతవార్త:



తుంగతుర్తి నియోజకవర్గ శాసన సభ్యులు మందుల సామేల్‌పై అగ్రకుల పెత్తందార్ల కుట్రలకు దగాపడి నమ్ముకున్న సొంతపార్టీ వాళ్లే నిరసనలు తెలపడం ధారుణమని, దీన్ని పూర్తిగా ఖడిస్తున్నామని ఎంఆర్‌పిఎస్ మండల అధ్యక్షుడు నకిరేకంటి మధు మాదిగ ఆగ్రహం వ్యక్తం చేశారు.బుధవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ నియోజకవర్గంలో రాజకీయాలకు అతీతంగా ఎమ్మెల్యేగా మందుల సామేల్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించిన చరిత్ర తుంగతుర్తి గడ్డకు ఉన్నదని అన్నారు.ఎంపి ఎన్నికల్లో సైతం ఆయన చామల కిరణ్ కుమార్‌రెడ్డి గెలుపుకోసం అహర్నిశలు కృషి చేశారని అన్నారు.సామేల్‌కు రోజురోజుకు పెరుగుతున్న ఆధరణ చూసి ఓర్వలేకకావాలనే మండలంలో కొంతమంది పెత్తందార్లు, భూస్వాములు,నాయకుల మాయమాటల్లో పడి దళిత ఎమ్మెల్యేపై నిరసన తెలపడం సిగ్గుచేటన్నారు.కాంగ్రెస్ మహా సముద్రమని ,నాయకుల రాకపోకలు సహజమని,పార్టీ దృష్టిలో అందరూ సమానమేనని,కావాలని కొంతమంది స్వార్ధ నాయకులు తమ ప్రయోజనాలకోసం ఎమ్మెల్యేపై విమర్శలు చేయడానికి పూనుకోవడం సరికాదని ముందుముందు ఇటువంటి చర్యలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.గ్రామాల్లో కాంగ్రెస్ అధ్యక్ష కార్యదర్శులు, కార్యకర్తలు ఐకమత్యంతో పని చేసి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో అధిక సీట్లు పొందడానికి కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ మండల సీనియర్ నాయకులు మరికంటి రమేష్,నకిరేకంటి రవి, వెంకన్న, సంజీవ, శ్రీను,వెంకటేష్,జిల్లా బాబు ,తదితరులుపాల్గొన్నారు.

# ప్రతిపక్ష పార్టీలపై ఎదురుదాడి

### -రైతుల సమస్యలు ప్రశ్నిస్తే నోరు నొక్కుతున్న కేంద్ర ప్రభుత్వం


### -రైతు భరోసా రైతుల ఖాతాలో జమచేయాలి

ప్రభాతవార్త, సూర్యాపేట:

పార్లమెంటు సమావేశాలలో ప్రతిపక్షాలు లేవనెత్తిన ప్రజా సమస్యలు మోడీ మాట్లాడకుండా ప్రతిపక్ష పార్టీలపై ఎదురు దాడి చేయడంలో అర్థం లేదని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు జి.నాగయ్య అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్‌లో జరిగిన సీపీఎం జిల్లా కమిటీ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ.. పార్లమెంట్‌లో నీట్ పరీక్ష పేపర్ లీకేజ్, మణిపూర్ హింస, అగ్నిపత్, రైతాంగ సమస్యలపై ప్రతిపక్షాలు ప్రశ్నిస్తే నిరంకుశ పద్ధతులలో మోడీ వ్యవహరించడం తగదన్నారు. సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ.. వ్యవసాయ సీజజన్ ప్రారంభమై నెల రోజులు అవుతునన నేటికీ రాష్ట్రంలో ఏ ఒక్క రైతుకు రైతు భరోసా ఇవ్వలేదన్నారు. ఈ సమావేశంలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి, సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు, పారేపల్లి శేఖర్ రావు, మట్టిపల్లి సైదులు, నగారపు పాండు, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, కోట గోపి, చెరుకు ఏకలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.




## సూర్యాపేట వార్త



# సైబర్ నేరాలపై అవగాహన

ప్రభాతవార్త, సూర్యాపేట:



ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు సూర్యాపేట పట్టణ సీఐ రాజశేఖర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సైబర్ నేరాలపైన పోలీసు కళాబృందంతో విద్యార్ధులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. సూర్యాపేట జిల్లా సైబర్ సెక్యూరిటీ డీఎస్పీ సుంకరి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు. సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫిర్యాదు చేయాలని అన్నారు. అలాగే వేధింపులపై 100కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఇన్‌స్పెక్టర్ రాజశేకర్, సైబర్ సెక్యూరిటీ ఇన్‌స్పెక్టర్ లక్ష్మీనారాయణ, పోలీస్ సిబ్బంది పట్టణ ఎస్ఐ మహేంద్ర నాధన, సైబర్ సెక్యూరిటీ ఎస్ఐలు అశోక్, ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ఇన్చార్జి ప్రిన్సిపల్ ఎం.సైదులు, కానిస్టేబుల్ సైదులు, కళాబృందం ఇంచార్జ యల్లయ్య, గోపి, కృష్ణ, చారి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ వినియోగం మానేయాలి

ప్రభాతవార్త, సూర్యాపేట:



ప్రజలు పర్యావరణ పరిరక్షణ కోసం ప్లాస్టిక్ సంచుల వినియోగం మానివేయాలని, మార్కెట్‌కు చేతి సంచులు తీసుకుని వెళ్లాలని సూర్యాపేట జిల్లా చేస్ అసోసియేషన్ అధ్యక్షులు గండూరి కృపాకర్ అన్నారు. ప్లాస్టిక్ వినియోగం వలన ప్రకృతి సమతుల్యత దెబ్బతింటుందని, డ్రైనేజీ కాలువలో ప్లాస్టిక్ వ్యర్థాలు చేరడంతో దోమలు చేరి ప్రజలు రోగాలబారిన పడుతున్నారని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పల వెంకటాచారి దంపతులు, తాప్సి రామచంద్రయ్య, జడిగల శేఖర్, ఎండి.లతీఫ్, కందిబండ లక్ష్మి, గుండా సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

# రైతుల అభిప్రాయాలను ప్రభుత్వం ఆచరణలోకి తీసుకోవాలి

శాలిగౌరారం ప్రభాతవార్త:

రైతు బంధు పథకం ప్రభుత్వం పక్కాగా అమలు చేయడానికి రైతుల నుంచి సేకరించిన అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోవాలని శాలిగౌరారం పీఏసీఎస్ చైర్మన్ తాల్లూరి మురళి అన్నారు. రైతు బంధు పథకంపై రైతుల అభిప్రాయ సేకరణ ప్రత్యేక సమావేశం పీఏసీఎస్ చైర్మెన్ తాల్లూరి మురళి అధ్యక్షతన శాలిగౌరారంలోని సింగల్ విండో కార్యాలయంలో జరిగింది. మండలంలోని రైతులు పాల్గొని వారి అభిప్రాయాలను సూచనలను తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ రామారావు నాయక్, సీనియర్ ఇన్‌స్పెక్టర్ శ్యామ్ కుమార్, మండల వ్యవసాయాధికారి సౌమ్య శృతి, సింగల్ విండో వైస్ చైర్మన్ సీఎం రెడ్డి, సీఈఓ నిమ్మల ఆంజనేయులు, సింగల్ విండో మాజీ చైర్మెన్లు జమ్ము రమేష్, మామిడి సర్వయ్య, డైరెక్టర్లు రైతులు పాల్గొన్నారు.

# మండల అభివృద్ధిలో ప్రజా ప్రతినిధుల సేవలు మరువలేనిది

**-ఎంపీపీ తాండ్ర అమరావతి శోభన్**

**-ఎంపీటీసీ సభ్యులకు ఘన సన్మానం**

*గుండాల ప్రభాతవార్త:*



మండల అభివృద్ధిలో ప్రజా ప్రతినిధుల, అధికారుల భాగస్వామ్యం మరువలేనిదని ఎంపీపీ తాండ్ర అమరావతి శోభన్ అన్నారు. మండల పరిషత్ అధ్యక్షులు ఐదేండ్ల పదవీ కాలం ముగింపు సందర్భంగా బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో పాల్గొని మాట్లాడారు. గ్రామాల అభివృద్ధి, సమస్యల పరిష్కారానికి ప్రజా ప్రతినిధులు, అధికారులు విశేష కృషి చేశారని, అందరి సహకారం గుర్తుండి పోతుందన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో దేవిక మాట్లాడుతూ.. ఐదు సంవత్సరాల కాలంలో ప్రజా ప్రతినిధులు చేసిన సేవలను కొనియాడారు. జడ్పీటీసీ కొల్కొండ లక్ష్మి రాములు, జిల్లా కోఆప్షన్ సభ్యులు ఎండి.ఖలీల్, వైస్ ఎంపీపీ మహేశ్వరం మహేందర్ రెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి.షర్ఫుద్దీన్, ఎంపీటీసీ సభ్యులు బొంగు శ్రీశైలం, సంగిఅలివేలు వెంకటాద్రి, కెమిడి అనిత రవికుమార్, కంచాల సుశీల అంజిరెడ్డి, అంబాల మహేష్, కోర్న నరేష్‌లను మాజీ ఎంపీపీలు, మాజీ జెడ్పిటీసీలు, మాజీ సర్పంచులు, అధికారులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గతంలో మండల పరిషత్ అధ్యక్షులుగా, జడ్పీటీసీలుగా పనిచేసిన రావుల హరితాదేవి, గడ్డమీద పాండరి, మందడి రామకృష్ణారెడ్డిలను ఎంపీపీ, జెడ్పిటీసీ, ఎంపీటీసీ సభ్యులు ఘనంగా సన్మానం చేశారు. కరోనా కష్టకలంలో విశిష్ట సేవలందించిన డాక్టర్ శ్రీనివాసులును పాలకవర్గ సభ్యులు ఘనంగా సన్మానించి ఆయన సేవలను కొనియాడారు. గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, ఎంపీటీసీలను సిబ్బంది చివరి సర్వసభ్య సమావేశం సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ జలకుమారితో పాటు మండల ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# మహాలక్ష్మి పథకం అమలు చేయాలని కలెక్టరేట్ ముందు ధర్నా

*భువనగిరి రూరల్,ప్రభాతవార్త:*



తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన మహాలక్ష్మి పథకాన్ని వెంటనే అమలు చేయాలని కోరుతూ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు మాధురి చంద్ర ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం ఇన్చార్జి నాగేశ్వరావుకి మహిళా మోర్చా తరపున వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలలో భాగంగా మహిళలకు ఇచ్చిన మహాలక్ష్మి పథకాన్ని తుంగలో తొక్కి రోజుకో కొత్త కథ చెప్తూ మహిళలను మోసం చేస్తున్నారని, నవ వధువుకి రూ.1లక్ష, తులం బంగారం, కాలేజీకి వెళ్లే వారికి స్కూటీ ఇస్తామని హామీలు ఇచ్చి ఈరోజుకి అమలు కాకపోవడాన్ని బీజేపీ మహిళా మోర్చా వ్యతిరేకిస్తూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకురాలు సుమిత్ర, జిల్లా కార్యదర్శి వైజయంతి, లక్ష్మి, శ్రావణి, లాక్కకుల మాధవి, రేఖ, ఎం.లక్ష్మి, నూనె మాధవి, రమ, మల్లిక, అర్చన, కీర్తి, కనకమ్మ, శైలజ, రమ్య, రేణుకా, వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

# బీజేపీ ఆధ్వర్యంలో క్లీన్ ఇండియా హెల్త్ ఇండియా కార్యక్రమం

**-శ్యామ ప్రసాద్ ముఖర్జీ(బలిదాన్ దివస్) పక్షోత్సములు కార్యక్రమంలో భాగంగా**

*యాదగిరిగుట్ట ప్రభాతవార్త:*



యాదగిరిగుట్ట బీజేపీ ఆధ్వర్యంలో హెల్త్ ఇండియా క్లీన్ ఇండియా కార్యక్రమంలో భాగంగా దేశ ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు యాదగిరిగుట్టలో పాతగుండ్లపల్లిలోని పురాతమైన శివాలయం రామాలయం కలిగిన స్థానంలో స్వచ్ఛభారత్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా జనరల్ సెక్రటరీ ఉత్కూరి అశోక్ మాట్లాడుతూ.. యాదగిరిగుట్ట మున్సిపల్ పరిధిలో ఒక్క రామాలయం కూడా లేదని, కొండపైన ఉన్న ఒక్క రామాలయం కూల్చారని, కొండ కింద ఉన్న పురాతన రామాలయం శిధిల వ్యవస్థలో ఉందని, శిధిల వ్యవస్థలో ఉన్నటువంటి రామాలయం పునర్నిర్మాణం నిర్మించాల్సిన అసవరం ప్రభుత్వపైన ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి కధూరి అచ్చయ్య, రచ్చ శ్రీనివాస్, బీజేపీ యాదగిరిగుట్ట జనరల్ సెక్రెటరీ ఆకుల చంద్రమౌళి, బీజేవైఎం నాయకులు బోడ బుచ్చిబాబు, వాల్మీఇక అజయ్, ఆకుల దేవేందర్, సురేష్, రాము, విజయ్, శివరాత్రి శ్రీశైలం, అలకుంట్ల శ్రీను, వంశీ పాల్గొన్నారు.

# జడ్పీటీసీ, ఎంపీపీ, ఎంపీటీసీల పదవీ విరమణ వీడ్కోలు సన్మానాలు

*మోటకొండూర్ ప్రభాతవార్త:*

నేటితో జడ్పీటీసీ, ఎంపీపీ, ఎంపీటీసీల పదవి కాలం ముగుస్తుండడంతో పదవీ విరమణ వీడ్కోలు సన్మానాల కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని మహాలక్ష్మి పంక్షన్ హాల్‌లో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా ఉమ్మడి నల్లగొండ డిసిసిబి మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. నిత్యం ప్రజలతో ఉంటూ ప్రజా సమస్యలపై స్పందిస్తూ పరిష్కార మార్గాన్ని చూపేవారికి గుర్తింపు ఉంటుందని ఆయన అన్నారు. మాజీ జడ్పీటీసీ పల్లా వెంకటరెడ్డి మాట్లాడుతూ.. ఈ ఐదు సంవత్సరాల కాలం తమకు సహకరించిన ప్రజలకు, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పదవీ కాలం ముగిసిన జడ్పీటీసీ పల్లా వెంకటరెడ్డి, ఎంపీపీ పైల్ల ఇందిర సత్యనారాయణ రెడ్డి, వైస్ ఎంపీపీ ఇల్లందుల మల్లేష్ గౌడ్, ఎంపీటీసీలు పన్నాల అంజిరెడ్డి, బుగ్గ పద్మ, నెమ్మాని స్వప్న సుబ్రహ్మణ్యం, పూలపల్లి జ్యోతి లక్ష్మి స్వామి, చాడ ప్రతిభారెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి.బురాన్‌లను మెమొంటో, శాలువాలతో, పూలమాలలతో ఎంపీడీఓ ఇందిర, ఎంపీఓ కిషన్, సూపరింటెండెంట్ యశోద, వ్యవసాయాధికారి సుజాత, ఎంపీఎం సత్యనారాయణ, హార్టికల్చర్ అధికారి నజీమ, వైద్యాధికారి విజయ్, ఎంపీఓ అరుణ కుమారి, వివిధ గ్రామాల కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది, వివిధ గ్రామాల మాజీ సర్పంచ్‌లు, బీఆర్ఎస్ నాయకులు ఘనంగా సత్కరించారు.



## యాద్రాద్రి భువనగిరి వార్త

# నిరుద్యోగ యువత ఉసురు పంచుకుంటున్న కాంగ్రెస్

**-మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి**

*భువనగిరి ప్రభాతవార్త:*



ఎన్నికల ముందు యువతను రెచ్చగొట్టి అధికారంలో వచ్చిన కాంగ్రెస్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ఆరోపించారు. మంగళవారం ఆమె భువనగిరిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎన్నికలకు ముందు నిరుద్యోగ యువతకు జాబ్ క్యాలెండర్ ప్రకటించడంతోపాటు మెగా డీఎస్సీ నిర్వహిస్తామని మభ్య పెట్టి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని ఆమె ఎద్దేవా చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు పోస్టుల సంఖ్య పెంచి ఉద్యోగుల నోటిఫికేషన్ విడుదల చేయాలని కోరుతూ నిరుద్యోగుల తరపున పోరాటం చేస్తున్న మోతిలాల్ నాయక్‌కు బీఆర్ఎస్ పార్టీ తరపున సంపూర్ణ మద్దతు ఉంటుందని ఆమె భరోసా ఇచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో గుండాల ఎంపీపీ, జెడ్పిటీసీలు తాండ్ర అమరావతి శోభన్, కోల్కొండ రాములు, నాయకులు కర్ర వెంకటయ్య, మూగల శ్రీనివాస్, ఎండి.ఖలీల్, చామకూర గోపాల్ గౌడ్, కారు పోతుల సాయి తదితరులు పాల్గొన్నారు.

# బస్టాండ్‌లో పారిశుద్ధ్య కార్మికురాలకు ఘనంగా సన్మానం

*ఆలేరు ప్రభాతవార్త:*



డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి వేడుకలు పురస్కరించుకొని జూలై 3న క్లీన్ ఇండియా, హెల్తీ ఇండియా కార్యక్రమాల స్ఫూర్తితో బీజేపీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక బస్టాండ్ ఆవరణంలో అధ్యక్షులు నంద నంగేష్ అధ్యక్షతన ప్లాస్టిక్ కాలుష్య రమిత కార్యక్రమం నిర్వహించారు. అనంతరం గత కొన్ని సంవత్సరాలుగా బస్టాండ్ ప్రాంతాన్ని రోజు పొద్దున్నే వచ్చి పరిశుభ్రంగా ఉండేలా విధులు నిర్వహిస్తున్న ఉప్పలమ్మ మాతృమూర్తికి ఘనంగా శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ అసెంబ్లీ కన్వీనర్ కానుగంటి శ్రీనివాస్, జిల్లా అధికార ప్రతినిధి తునికి దశరథ, పట్టణ ప్రధాన కార్యదర్శులు కళ్లెం రాజు, వడ్డెమాను నరేందర్, ఉపాధ్యక్షులు కుడికాల మురళి, అయిలి సందీప్, కార్యదర్శి సదానందం, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు కంతుల శంకర్, సీనియర్ నాయకులు పసుపునూరి వీరేశం, సముద్రాల శ్రీనివాస్, పడమటి స్వామి తదితరులు పాల్గొన్నారు.

# బోలే బాబాను అరెస్ట్ చేయాలి

## సత్సంగ్ కార్యక్రమంపై సమగ్ర విచారణ జరపాలి
## బిసి, ఎస్సీసి, ఎస్సీటి, మైనార్టీ సంక్షేమ సంఘం
## జిల్లా అధ్యక్షుడు ధనుంజయనాయుడు



*నేరేడుచర్ల జూలై 3 ప్రభాతవార్త*

ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని హత్రాస్ జిల్లా ఫుల్‌రాయి గ్రామంలో జరిగిన సత్సంగ్ కార్యక్రమంలో 120 మృతికి కారణమైన బోలే బాబాను తక్షణమే అరెస్ట్ చేయాలని బిసి, ఎస్సీసి, ఎస్సీటి, మైనార్టీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు ధనుంజయనాయుడు, ప్రదాన కార్యదర్శి రాపోలు నవీన్‌కుమార్‌లు డిమాండ్ చేశారు. బుధవారం వారు నేరేడుచర్లలో మాట్లాడుతూ బోలే బాబా పాద ధూళి సేకరించే క్రమంలో జరిగిన తొక్కిసలాటలో వందల సంఖ్యలో ప్రజలు ప్రాణాలు కోల్పోవడాన్ని కేంద్ర ప్రభుత్వం పరిగణించి అట్టి సంఘటనలో మృతి చెందిన వారికి ఒక్కొక్కరికిరూ.10 లక్షలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని, క్షతగాత్రులకు రూ.5 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని కోరారు. సత్సంగ్ కార్యక్రమానికి అనుమతిఇచ్చిన అధికారులపై వేటు వేయాలని కనీసం 5 వేల మంది కూడా కూర్చునేందుకు వీలు లేనిచోట 15 వేల మందిని ఎలా అనుమతించారని, దీనిపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ప్రజలు కూడా ఇలాంటి విషయాల్లో చైతన్యవంతం కావాలని ఒకేసారి 100 ఉప గ్రహాలను కక్ష్యలోకి పంపించే స్థాయికి దేశం ఎదుగుతుంటే ఇంకా సన్యాసుల పాద దూళి కోసం ఆరాటపడటం విచారకరమన్నారు. సత్సంగ్ కార్యక్రమానికి అనుమతి ఇచ్చి భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో కర్రి సతీష్‌రెడ్డి, ఊదర వెంకన్న, తక్కెళ్ల నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

# స్టాఫ్ నర్సుల కొరతతో ఇక్కట్లు




*నేరేడుచర్ల జూలై 3 ప్రభాతవార్త*

నేరేడుచర్ల ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో స్టాఫ్ నర్సుల కొరతతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ముగ్గురు స్టాఫ్ నర్సులు ఉండాల్సి ఉండగా కేవలం ఒకే స్టాఫ్ నర్సు ఉండటం వల్ల సక్రమంగా సేవలందించలేకపోతున్నారు. ఆరోగ్యకేంద్రం బాలిక సంరక్షణ కేంద్రంగా గుర్తించి 24/7 గంటలు గర్భిణీ మహిళలకు సేవలు అందించాల్సి ఉంటుంది. అంతేగాకుండా ఈ ఆరోగ్యకేంద్రంలో ప్రసవాలు చేస్తుండటంతో ఒకే స్టాఫ్ నర్సు ప్రసవాలకు ఆస్పత్రికి వచ్చే రోగులకు సేవలందించడంలో ఇబ్బందులకు గురవుతున్నారు. ఉన్న ఒకస్టాఫ్ నర్సు రోజంతా విధులు నిర్వహించాల్సిన పరిస్థితి నెలకొంది. దీంతో గర్భిణీ మహిళలకు, బాలింతలకు, ఆస్పత్రికి వచ్చే పేషెంట్లకు సరైనసేవలు అందడం లేదు. జిల్లా ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిదులు జోక్యం చేసుకొని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ఇంకా ఇద్దరు స్టాఫ్ నర్సులను నియమించి ప్రజలకు సక్రమంగా వైద్య సేవలు అందేవిదంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# ప్రమాద బీమా కుటుంబానికి రక్ష

## పోస్టల్ సూపరిండెంట్ వడ్లమూడి వెంకటేశ్వర్లు



*నేరేడుచర్ల జూలై 3 ప్రభాతవార్త*

ప్రమాద బీమా కుటుంబాలకు రక్ష అని సూర్యాపేట డివిజన్ పోస్టల్ సూపరిండెంట్ వడ్లమూడి వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన బుధవారం నేరేడుచర్ల మండలం మేడారం గ్రామంలో ఇండియన్ పోస్టల్ పేమెంట్ బ్యాంకు ద్వారా గ్రామానికి చెందిన మామిడి నాగయ్య గత ఆరు నెలల క్రితం టాటా ఏఐజి నుండి రూ.10 లక్షల ప్రమాద బీమా తీసుకొని మార్చి 12న రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందగా నేడు మృతుని బార్య మామిడి సునీత కుటుంబ సభ్యులకు రూ.10 లక్షల ప్రమాద బీమా చెక్కును అందించి గ్రామంలో ఏర్పాటు చేసిన ఆర్థిక అక్షరాస్యత నగదు రహిత సేవల అవగాహన సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గ్రామాలలో ప్రభుత్వ కార్యాలయాలు ఉన్నా లేకున్నా కేంద్ర ప్రభుత్వ కార్యాలయం అయిన పోస్ట్ ఆఫీస్ ప్రజలందరికీ అందుబాటులో ఉంటుందని పోస్ట్ ఆఫీస్ ద్వారా అందించే అన్ని రకాల పథకాలను ఇంటింటికి చేరవేయడం కోసం తమ సిబ్బంది కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ ప్రమాద బీమా తీసుకునే వారు సంవత్సరానికి రూ.520 ప్రీమియం చెల్లిస్తే ప్రమాదం జరిగితే రూ.10 లక్షలు అందుతాయని ఈ మొత్తం రోజుకు రూ.1.50 పైసలు పడుతుందని పేర్కొన్నారు. దీంతోపాటు పోస్టాఫీస్‌లో ఆర్‌పి ఎల్ఐ, పిఎల్ ఐ రెగ్యులర్ పాలసీలు కూడా ఉన్నాయని వీటిని ప్రజలు సద్వినియోగం చేసుకునేందుకు పోస్టల్ సిబ్బంది గ్రామాల్లో అవగాహన కల్పించారన్నారు. ఐపిపిబి హుజూర్‌నగర్ శాఖ మేనేజర్ రాజేష్‌రెడ్డి మాట్లాడుతూ ఈ ప్రమాద బీమాకు సంబందించిన పాలసీల్లో ఇప్పటికి 19 మందికి రూ.కోటి 90 లక్షల క్లైమ్‌లు అందించినట్లు తెలిపారు. తెలంగాణ టాటా ఏసి సేల్స్ మేనేజర్ వీరేందర్ మాట్లాడు తూ పోస్టల్‌శాఖ తమ శాఖ ఒప్పందంతో ఇప్పటికీ అనేక మందికి పాలసీలు సేకరించడం జరిగిందని అందుకు పోస్టల్ శాఖకు కృతజ్ఞతలు తెలి పారు. ఈ కార్యక్రమంలో హుజూర్‌నగర్ పోస్టల్ సబ్ డివిజన్ ఇన్‌స్పెక్టర్ గౌని సురేష్, అసిస్టెంట్ మేనేజర్ లక్ష్మణ్, మెయిల్ వర్సెల్ జి.కోటయ్య, పంచాయితీ కార్యదర్శి ప్రేమలత, మాజీ సర్పంచ్ సుంకరబోయిన స్వాతి, మదు, స్థానిక బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ చౌగాని రాంబాబు, అసి స్టెంట్ పోస్ట్‌మాస్టర్ కవి శ్రీలేఖ, మాజీ బిపిఎం అప్పారావు, బిపిఎంలు, ఏబిపిలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పోచమ్మ గుడి గదుల నిర్మాణ స్థల పరిశీలన

*హుజూర్‌నగర్‌టౌన్ జూలై 3 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ పట్టణంలోని ఊరచెరువులో ఉన్న పోచమ్మ తల్లి (ముత్యాలమ్మ తల్లి) గుడి వద్ద భక్తుల సౌకర్యార్థం ప్రస్తుత మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఎంపిగా ఉన్న సమయంలో మంజూరు చేసిన రూ.10 లక్షలతో నిర్మించనున్న అదనపు గదుల నిర్మాణాన్ని, పనులను పలువురు కాంగ్రెస్ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ హుజూర్‌నగర్‌ను అన్ని రంగాల్లో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. గ్రామ దేవత పోచమ్మ తల్లి దేవాలయ అభివృద్ధి కోసం మంత్రి ఇచ్చిన రూ.10 లక్షలతో నూతనగదుల నిర్మాణ పనులు త్వరలోనే పూర్తవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ ఎరగాని నాగన్నగౌడ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున్, దేవస్థాన అభివృద్ధి కమిటీ నాయకులు తండు ప్రసాద్, వీరస్వామి, నాయకులు చింతకాయల రాము, నాగేశ్వరరావు పాల్గొన్నారు.



# హుజూర్ నగర్ వార్త

# శ్రీగణపతిస్వామివారి సన్నిధిన ఘనంగా సహస్రనామఅర్చనలు, అభిషేకములు

*మేళ్లచెరువు జూలై 4 ప్రబాతవార్త*

స్థానిక శ్రీఅరకల గణపతిస్వామివారి ఆలయంలో, శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామి ఆలయంలో, సువర్ణకాలనీలో వేంచేసియున్న విఘ్నేశ్వరస్వామి ఆలయంలో బుధవారం సందర్భంగా గణపతిస్వామివారి సన్నిదిన సహస్రనామ అర్చనలు, పారాయణములు, అబిషేకములు, హారతులు, దైవనా జ్ఞామస్మరణ భజనలు, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో కొంకపాకరాధాకృష్ణమూర్తిశర్మ, భానుకిరణ్‌శర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివధనంజయశర్మ, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# గ్రామ పరిశుభ్రతకు ప్రత్యేక శ్రద్ధ చూపాలి

*మేళ్లచెరువు జూలై 4 ప్రబాతవార్త*



మండలంలోని ఎర్రగట్టుతండాలో బుదవారం జరిగిన సమావేశంలో గ్రామపంచాయితీ స్పెషల్ ఆఫీసర్, డిప్యూటి తహసిల్దార్ పి.నాగేశ్వరరావు మాట్లాడుతూ గ్రామంలోని పురవీధులు, మురికి కాలువల, ఇంటి పరిసరాల పరిశుభ్రతకు ప్రత్యేక శ్రద్ధ చూపాలని, నిల్వ ఉన్న మురికి నీరును వెంట వెంటనే తొలగించి దోమలను నివారించాలని కోరారు. గ్రామ పరిశుత్రకు, పరిసరాల పరిశుభ్రతకు, గ్రామపంచాయితీ సిబ్బందితో పాటు ప్రజలంతా అధిక ప్రాదాన్యత ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో కార్యదర్శి లావుడ్య రవీంద్రనాయక్‌తోపాటు గ్రామపంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రాదమిక ఆరోగ్య కేంద్రంలో ఒకేరోజు రెండు సాధారణ కాన్పులు

## వైద్యాధికారి నాగిని

*నేరేడుచర్ల జూలై 3 ప్రభాతవార్త*



నేరేడుచర్ల ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ఒక్కరోజే రెండు సాధారణ కాన్పులు చేయగా తల్లి బిడ్డ సురక్షితంగా ఉన్నారని వైద్యాధికారిణి నాగిని బుధవారం విలేకరుల సమావేశంలో తెలిపారు. ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ముగ్గురు స్టాఫ్ నర్సులు ఉండాల్సి ఉండగా కేవలం ఒక్క స్టాఫ్ నర్సు మాత్రమే ఉందని అయినా ఇద్దరు మహిళలకు సాధారణ కాన్పులు చేసినట్లు తెలిపారు. పూర్తిస్థాయిలో నర్సులు ఉంటే ఇంకా ఎక్కువసాదారణ కాన్పులు చేయడానికి అవకాశం ఉంటుందని, అంతేగాకుండా అస్పత్రికి వచ్చే రోగులకు మరిన్ని సేవలు అందించవచ్చని తెలిపారు.ప్రస్తుతం ఒక స్టాఫ్ నర్సుకు పనిబారం ఎక్కువగా ఉన్నప్పటికీ తాను అందుబాటులో ఉంటూ కాన్పులు చేస్తున్నట్లు తెలిపారు. మరో ఇద్దరు స్టాఫ్ నర్సులను నియమించాలని జిల్లా అదికారులను కోరారు.

# పద్నాలుగు ఏళ్లయిన రైతులకు అందని భూ పరిహారం

*నాగారం 03 ప్రభాతవార్త*

నాగారం మండల పరిధిలోని వర్ధమానుకోట శివారులో ఎస్సారెస్పీ 71 డిబిఎం ఉప కాలువకు ఏర్పాటులో భూమి కోల్పోయిన రైతులకు 14 సంవత్సరాలు గడిచినప్పటికి నష్టపరిహారం అందకపోవడంతో బుధవారం వర్ధమానుకోట గ్రామానికి చెందిన రైతులు తహసీల్దార్ బ్రహ్మయ్యకు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ 2010 ఉప కాలువ నిర్మాణంలో భాగంగా తమ విలువైన భూములను కోల్పోయాము. దీనికి సంబంధించిన అప్పటి ప్రభుత్వం అధికారులు నామ మాత్రంగా నష్టపరిహారం ప్రకటించినప్పటికి చాలా వరకు పంపిణీ చేయలేదు. అన్నిటికి మించి పట్టా భూములను కూడా అసైన్, బంచరాయి అని పలు రికార్డుల్లో నమోదు చేసి ఇన్నాళ్లు ప్రభుత్వ సహాయం అందకుండా చేశారు. అధికారుల నిర్లక్ష్యం రికార్డుల నిర్వహణ సరిగా లేకపోవడం వల్ల రైతుబంధు, రైతు భీమా, బ్యాంకు రుణాలకు కూడా నోచుకోని దుస్థితిలో ఎన్నో అవస్థలు ఎదుర్కొన్నాము. 1950,1956-1958 వరకు రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు చేతులు మారి కాస్త తదితర రెవెన్యూ రికార్డులను కలెక్టర్ నుండి తహసీల్దార్



వరకు ఫిర్యాదు చేసిన ఇప్పటివరకు ఎవరు స్పందించలేరు. దీంతో నిరాశ చెందిన రైతులు తప్పని పరిస్థితుల్లో నూతన ప్రభుత్వంకు మరోసారి విజ్ఞప్తి చేశాము. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి నష్టపరిహారం అందించాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో రైతులు యారాల రాంరెడ్డి, ఆకుల వెంకటయ్య, బుర్ర యాదగిరి, మేడం శంకరయ్య, పూలమ్మ, వెంకన్న తదితరులు ఉన్నారు.

# ప్రజా ప్రతినిధుల, అధికారుల సమష్టి కృషితోనే గ్రామాలు అభివృద్ధి

### ఘనంగా ఎంపీటీసీల విడ్కోలు, ఆత్మీయ సమావేశం

### ఎంపీపీ గుండగాని కవితరాములు గౌడ్

*తుంగతుర్తి, జూలై 3 ప్రభాతవార్త:*

గడిచిన ఐదు సంవత్సరాల కాలంలో స్థానిక ప్రజా ప్రతినిధులు అధికారులతో మమేకమై ప్రజాసమస్యలను పరిష్కరించడంలో ముందంజ వేశారని స్థానిక ఎంపీపీ గుండగాని కవితరాములుగౌడ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఐదు సంవత్సరాల ముగింపు పాలనలో భాగంగా విడ్కోలు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించి మాట్లాడారు. గడిచిన ఐదు సంవత్సరాల కాలంలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ సహకారంతో, గ్రామాల్లో మంచినీటి సమస్య లేకుండా విదు ్యత్, డ్రైనేజీ, సీసీ రోడ్లను అత్యధికంగా వేసినట్లు తెలిపారు. గ్రామంలోని సమస్యలను ఎప ్పటికప్పుడూ ప్రజాప్రతినిధులు తెలుసుకుని అధికారుల ద్వారా పరిష్కరించునున్నట్లు తెలిపారు. రానున్న రోజుల్లో కూడా ప్రతి ప్రజా ప్రతినిధి అభివృద్ధిలో పాలు పంచుకుంటూ నూతన ఎమ్మెల్యే మందుల సామేల్ ద్వారా సమస్యల పరిష్కారం కోసం మన వంతు కృషి చేయాలని కోరారు. హరితాహారం కార్యక్రమం జిల్లాలో తుంగతుర్తి మండల మొదటి ర్యాంకు సాధించిన ప్రతి ఒక్కరూ చెట్లు నాటి సంరక్షించే బాధ్యత తీసుకోవాలని కోరారు. అనంతరం



స్థానిక ఎంపీపీని ఎంపీటీసీలను పలువురు నాయకులు, అధికారులు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, వైస్ ఎంపీపీ శ్రీశైలం యాదవ్, తహసీల్దార్ రమణారెడ్డి, ఎంపీడీవో బీమ్‌సింగ్ నాయక్, ఎంఈవో బోయిన్ లింగయ్య, వివిధ పార్టీల నాయకులు తాటికొండ సీతయ్య, ఓరుగంటి సత్యనారాయణ, ఎంపీటీసీలు కేతిరెడ్డి, లతారెడ్డి, చెరుకు సృజన పరమేష్, మట్టపల్లి కవిత, మడ్డి నాగలక్ష్మి, వంటల క్రిష్ణ, నరేష్, ఎలైజర్, నరేష్, వంటల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయాలి

*కొండమల్లేపల్లి, జూలై 3 ప్రభాతవార్త:*

దేశ వ్యాప్తంగా జూలై 4వ తేదీన విద్యా సంస్థల బంద్‌ను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యాక్షుడు రమావత్ లక్ష్మణ్ నాయక్ పిలుపునిచ్చారు. కొండమల్లేపల్లి మండల కేంద్రంలో శ్రీ క్రాంతి జూనియర్, డిగ్రీ కళాశాలలో విద్యాసంస్థల బంద్ పోస్టర్‌ను విడుదల చేశారు. అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యాక్షుడు రామావత్ లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ ఏన్‌టీఏ రద్దు చేయాలి. నీట్ పరీక్ష మళ్లీ నిర్వహించాలి. యుజీసీ నెట్ రద్దుకు బాధ్యత వహించి అభ్యర్థుల దగ్గర వసూళ్లు చేసిన అప్లికేషన్ పీజులు రీఫండ్ చేసి నష్టపరిహారం ఇపి ్పంచాలని అన్నారు. రీ ఎగ్జామ్ తేదీలను తక్షణమే ప్రకటించాలని అన్నారు. విద్యా సంస్థల్లో టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో గుర్తింపు లేకుండా పాఠశాలలు



నిర్వహిస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తూ జేబులకు చిల్లులు పెడుతున్నారని అన్నారు. ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి పాఠశాలలు నిర్వహిస్తున్న విద్యాశాఖ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని అన్నారు. లేని యెడల ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

# ఘనంగా ఎమ్మెల్యే బాలునాయక్ జన్మదిన వేడుకలు

*కొండమల్లేపల్లి, జూలై 3 ప్రభాతవార్త:*

దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ జన్మదిన వేడుకలను బుధవారం మండల కేంద్రంలో ఎంపీపీ దూదిపాల రేఖశ్రీధర్ రెడ్డిల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పాల శీతలీకరణ కేంద్రం నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు కాంగ్రెస్ పార్టీ అభిమానులు, నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే బాలనాయక్‌తో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. అభిమానుల కోలాహలం మధ్య చౌరస్తాలో ఎమ్మెల్యే బాలునాయక్ కేక్ కట్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అభిమానులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మిత్రులు, శ్రేయాభిలాషులు ఎమ్మెల్యే బాలునాయక్‌కు పుచ్ఛగుచ్ఛాలు ఇచ్చి, శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేవారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కో ఆర్డినేటర్ ఎంఏ సిరాజ్‌ఖాన్, పీఏసీఎస్ చైర్మన్ డా.వేణుధర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఉట్కూరి వేమన్ రెడ్డి, జడ్పీటీసీ సలహాదారుడు పసునూరి యుగేందర్ రెడ్డి, నాయిని మాదవ్‌రెడ్డి, మాజీ సర్పంచ్ కుంభం శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఉపసర్పంచ్ గంధం సురేష్, పట్టణ అధ్యక్షుడు కైసర్ ఖాన్, మండల నాయకులు కోట్ల జగదీష్,పటేష్, నీలం శ్రీనివాస్ యాదవ్, జితేందర్‌యాదవ్, మంగ్యానాయక్, నూతనగంటి ఈశ్వర్, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## తుంగతుర్తి వార్త



తిరుమలగిరి, మోత్కూర్, శాలిగౌరారం, అడ్డగూడూరు, నాగారం

# ఆర్థిక సహాయం అందజేసిన బుసిరెడ్డి

*పెద్దవూర, జూలై 3 ప్రభాతవార్త:*



పెద్దవూర మండల కేంద్రానికి చెందిన 11వ వార్డు సభ్యుడు భర్త తరి సూరయ్య మరణించడంతో విషయం తెలుసుకున్న బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండల వైస్ ఎంపీపీ యడవెల్లి దిలీప్ రెడ్డి, తాజా మాజీ సర్పంచ్ నడ్డి లింగయ్య యాదవ్, తాజా మాజీ సర్పంచ్ ప్రభావతి సంజీవరెడ్డి, మాజీ ఎంపీపీ, తిరుమలనాథ గుడి చైర్మన్ బుర్రి రాంరెడ్డి, కలసాని చంద్రశేఖర్ యాదవ్, వంగాల భాస్కర్ రెడ్డి, కూన్ రెడ్డి సంతోష్ రెడ్డి, అనుముల కోటేష్, అబ్దుల్ కరీం, గజ్జల శివానందరెడ్డి, ఇస్రం లింగస్వామి, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సామెల్‌కు మంత్రి పదవి ఇవ్వాలి

*తిరుమలగిరి ప్రభాతవార్త:*



ప్రజా నాయకుడు మందుల సామెల్‌కు మంత్రి పదవి ఇవ్వాలి తిరుమలగిరి మండల పార్టీ అధ్యక్షులు వై.నరేష్ అన్నారు. గత 30 సంవత్సరాలుగా ప్రజా జీవితంలో ఉంటూ ప్రజలకు అనేక రకాలుగా సేవలందిస్తూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న అణగారిన వర్గాల నాయకులు మందుల సామెల్ అని ఆయన అన్నారు. మంత్రి పదవి కేటాయిస్తే బలహీన వార్గల నాయకత్వాన్ని బలపరిచినట్లు అవుతుందని, నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతానికి కృషి చేస్తాడని ఆయన తెలిపారు. ఇలాంటి వ్యక్తికి మంత్రి పదవి ఇస్తే సరైన న్యాయం జరుగుతుందని ఆయన అధిష్టాన్ని కోరారు.

# వీడ్కోలు సమావేశంలో ఎంపీటీసీకి ఘన సన్మానం

*శాలిగౌరారం ప్రభాతవార్త:*



శాలిగౌరారం మండలంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎంపీటీసల వీడ్కోలు సమావేశంలో భైరవని బండ ఎంపీటీసీ కొత్త శంకర్ రెడ్డి ఐదు సంవత్సరాల పదవి కాలం ముగిసిన సందర్భంగా ఆయన పరిధిలో ఉన్న రామానుజపురం గ్రామస్తులు ఎంపీటీసీకి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. అదేవిధంగా ఈ ఐదు సంవత్సరాలు ఎంపీటీసీగా బాధ్యతలు స్వీకరించి తాము చేసిన మంచి చెడులపై మాట్లాడే ఎంతో కొనియాడారు. ఈ కార్యక్రమంలో చిలుకూరి రాజు, ఎర్ర ఉపేందర్‌రెడ్డి, సప్పిడి శ్రీనివాస్ రెడ్డి, కొనరాశి ఎల్లయ్య, పులిగిల్ల రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో ఆరోగ్య శ్రీ సేవలు పెంచాలి

## -ప్రభుత్వ ఆసుపత్రి నుండి ప్రైవేట్ ఆసుపత్రులకు రోగులను పంపిస్తే కఠిన చర్యలు

### -జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి

ప్రభాతవార్త ప్రతినిధి నల్గొండ జూలై 3:

నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి ద్వారా ప్రజలకు వీలైనన్ని మరిన్ని మంచి సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి ఆసుపత్రి వైద్యులను కోరారు. బుధవారం ఆయన జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో వివిధ విభాగాల అధిపతులతో ఆసుపత్రి పని తీరుపై సమీక్షించారు. జిల్లా ప్రభుత్వ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీ కింద సేవలను పెంచాలని, అన్ని రకాల రోగులను ఆరోగ్యశ్రీ కింద చూడాలనాన్నరు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చిన రోగులను ఎట్టి పరిస్థితులలో ప్రైవేట్ ఆసుపత్రికి పంపించకూడదని, ఒకవేళ అలా పంపించినట్లయితే సంబంధిత డాక్టర్, హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్‌పై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే ప్రైవేట్ ఆసుపత్రుల నుండి రోగం బాగా ముదిరిన తర్వాత చివరి క్షణాలలో ప్రభుత్వ ఆసుపత్రికి పంపిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని అలా ఎరవైనా పంపించినట్లయితే సంబంధిత ప్రైవేట్ ఆసుపత్రిపై సైతం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డ్యూటీ సమయంలో ప్రభుత్వ డాక్టర్లు ఏదైనా ప్రైవేటు ఆసుపత్రిలో పనిచేస్తున్నట్లయితే ఆ డాక్టర్‌పై చర్య తీసుకోవడమే కాకుండా, సంబంధిత ప్రైవేట్ ఆసుపత్రిపై సైతం కఠిన



చర్యలు తీసుకుంటామని, అవసరమైతే అలాంటి ఆస్పత్రులను సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఆయా విభాగాల వారీగా అధిపతులతో పనితీరును, సమస్యలను తెలుసుకున్న జిల్లా కలెక్టర్ సమస్యలన్నిటినీ దశలవారీగా పరిష్కరిస్తామని, అందుబాటులో ఉన్న వనరులతో పనితీరు మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో సంస్థల అదనపు కలెక్టర్ టి.పూర్ణచంద్ర, ప్రధాన ఆసుపత్రి పర్యవేక్షకులు నిత్యానంద్, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ రాజకుమారి, ప్రభుత్వ ప్రధానామంత్రి విభాగాల అధిపతులు తదితరులు హాజరయ్యారు.

# పదోన్నతిపై వెళ్లిన 'చోల్లేటి'కి ఘన సత్కారం

సంస్థాన్‌నారాయణపురం, జూలై 3 ప్రభాతవార్త



సంస్థాన్‌నారాయణపురం మండలం గుజ్జ గ్రామ హరిజనవాడలోని ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేస్తూ పదోన్నతిపై మోట కొండూరు జెడ్పీ ఉన్నత పాఠశాలకు బదిలీ అయిన చొల్లేటి శ్రావణ్‌కుమార్‌ను మంగళవారం పాఠశాలలో ఘనంగా సత్కరించారు. అదే పాఠశాలకు బదిలీపై ప్రధానోపాధ్యాయులుగా వచ్చిన బోయ రాములుకు కాంప్లెక్స్ హెడ్మాస్టర్ గోళి శ్రీనివాస్ గారి సమక్షంలో బాధ్యతలు అప్ప గించారు. కగా హరిజన వాడ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాద్యాయులిగా పనిచేసిన సమయంలో తనకు సహకరించిన గ్రామ ప్రజలకు, విద్యార్థినీ, విద్యార్థుల తల్లిదండ్రులకు శ్రావణ్‌కుమార్ ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో పనిచేసిన సమయంలో అనుభవాలను స్మరించుకున్నారు.

# న్యూమాటిక్ ప్లాంటర్‌తో పత్తి విత్తటంపై క్షేత్ర ప్రదర్శన

మోత్కూర్ ప్రభాతవార్త:



ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం, ఏరువాక కేంద్రం యాదాద్రి భువనగిరి, రాశి విత్తన కంపెనీ, వ్యవసాయ శాఖ వారి సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం మోత్కూర్ మండలంలోని బుజులాపురం గ్రామంలో అధిక సాంద్రత పత్తి సాగు ప్రజాఎక్టులో భాగంగా న్యూమాటిక్ ప్లాంటర్ సహాయంతో పత్తి విత్తటాన్ని క్షేత్ర ప్రదర్శన ద్వారా రైతులకు చూపించారు. అధిక సాంద్రత పత్తి సాగుపైన అవగాహణ కార్యక్రమాన్ని చేతరాసి వెంకన్న, మోత్కూర్ బ్రహ్మచారి చేనులో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ అధికారి కే.అనురాధ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ... జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ మాట్లాడుతూ.. అధిక సాంద్రత పత్తి విధానంలో మామూలు పత్తి సాగు చేసిన విధానంతో పోలిస్తే వరసకు వరుసకు, మొక్కకు మొక్కకు మధ్య దూరం తగ్గించడం వలన మొక్కల సంఖ్య పెరిగి దిగుబడి ఎక్కువ రావడానికి అవకాశం ఉంటుందని తెలియజేశారు. డిసెంబర్ జనవరి నెలలో ఆశించే గులాబీ రంగు పురుగు ఉధృతిని కూడా ఈ సాగు విధానం వలన తప్పించుకోవచ్చు అని తెలిపారు. పత్తి పంట కాల పరిమితి ఒకేసారి తీయడం వలన త్వరగా అయిపోతుంది కావున తదుపరి స్వల్పకాలిక పంటల వైపు కూడా రైతులు మొగ్గు చూపవచ్చు అని రైతులకు సూచించారు. ఏరువాక కేంద్రం సమన్వయకర్త డాక్టర్ బి.అనిల్ కుమార్ అధిక సాంద్రత పత్తి సాగు విధానం, పాటించవలసిన మెళకువలను రైతులకు విరవించారు. అనంతరం జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ మాట్లాడుతూ.. అనంతరం కె.మమత మాట్లాడుతూ.. న్యూమాటిక్ ప్లాంటర్ పనితీరును, ఉపయోగాలను వివరించారు. రాశి విత్తన కంపెనీ ప్రతినిధి రోహిత్ అధిక సాంద్రత పత్తి సాగులో వాడవలసిన హైబ్రీడ్ వివరాలను రైతులకు తెలియాజేశారు. ఈ కార్యక్రమంలో ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలు, వ్యవసాయ విస్తరణ అధికారులు గోపినాథ్, సైదులు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుబంధు పథకంపై రైతుల అభిప్రాయ సేకరణ

పెద్దఅడిశర్లపల్లి,జూలై03,ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ తేరా మణిపాల్‌రెడ్డి అధ్యక్షతన బుధవారం నాడు రైతుబంధు పథకంపైన రైతుల అభిప్రాయ సేకరణ కోసం సమావేశం నిర్వహించారు, ఈ సమావేశాన్నికి జిల్లా సహకార ఆడిట్ అధికారి, డిఏఓ గోలి శ్రీనివాస్ హాజరైయ్యారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతు రైతు భరోసా పథకంపై ప్రజల అభిప్రాయలను సేకరిస్తున్నామని, అభిప్రాయ సేకరణ అయిన తర్వాత నివేధికను రాష్ట ప్రభుత్వనికి అందజేస్తామని అన్నారు, ఈకార్య క్రమంలో మాజీ ఎంపీపీ తేరా సత్యనారయణరెడ్డి,వైస్ ఎంపీపీ అర్వపల్లి సరితనర్సింహ్మా, సీఈఓ సామ వెంకటేశ్వర్‌రెడ్డి,ఏఓ పాండు,సీనియర్ ఇన్స్పెక్టర్ ఆయూబ్, ఏఈఓ జ్యోతి సంఘం సిబ్బంది,రైతులు పాల్గొన్నారు,

# వీడలేక... విడిపోతూ

## -ముగిసిన మండల సర్వసభ్య సమావేశం

నల్లగొండ అర్బన్,ప్రభాతవార్త:

ఐదేళ్లపాటు ప్రజాప్రతినిధులుగా పెనవేసుకున్న అనుబంధం వారిని ఒక కుటుంబంగా మార్చింది. సభలు, సమావేశాలో ఆత్మీయంగా పలకరించు కుంటూ, ఆలోచనలు పంచుకుంటూ, ఆరోపణలు చేసుకుంటూ మమే కమయ్యారు. చూస్తుండగానే ఐదు సంవత్సరాల పదవి కాలం గడిచి పోవడంతో వారు ఉద్వేగానికి లోనయ్యారు. ఈ ఘట్టం బుధవారం నిర్వహించిన తిప్పర్తి మండల పరిషత్ చివరి సర్వసభ్య సమావేశంలో ఆవిష్కృతమైంది. ఎంపీపీ, జెడ్పిటీసీ, ఎంపీటీసీ సభ్యులుగా ఇన్నాళ్లు కలిసి మెలిసిన అనుభూతులను నెమ్మరు వేసుకుంటూ వీడలేక విడిపోయారు. గడిచిన ఐదేళ్లలో 20 సమావేశాలు జరగగా తాజాగా 21వ సమావేశాన్ని నిర్వహించారు. తొలుత ఆయా శాఖలపై సమీక్ష నిర్వహించగా తర్వాత జెడ్పి ఫ్లోర్ లీడర్ తిప్పర్తి పాశం రామ్ రెడ్డి, ఎంపీపీ నాగులవంచ విజయలక్ష్మి



లింగారావులు, ఎంపీటీసీ సభ్యులు తమ జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఈ కార్యక్రమంలో నల్గొడ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, నల్గొండ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి, తిప్పర్తి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బద్దం సుధీర్, ముత్తినేని శ్యాంసుందర్, ఎంపీటీసీలు పల్లె ఎల్లయ్య, బద్దం రమాదేవి, బత్తిని మట్టయ్య, ముత్తినేని అనూష, మండల స్థాయి అధికారులు కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ క్షేత్ర సహాయకులు, మాజీ సర్పంచులు ఘనంగా సన్మానించారు.

# ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## -కౌన్సిలర్ శిరీష మోహన్‌నాయక్



**నాగార్జునసాగర్, జూలై 03, ప్రభాతవార్త:** ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని నందికొండ మున్సిపాలిటీ 3వ వార్డు కౌన్సిలర్ శిరీష మోహన్‌నాయక్ అన్నారు. బుధవారం సాగర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో అమె మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నందికొండ మున్సిపాలిటీలోని 3వ వార్డులో ప్రతి గురువారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహంచే ప్రజావాణి కార్యక్రమాన్ని వినియోగించుకొని తమ సమస్యలను పరిష్కరించుకోవాలని అన్నారు.

# రైతుల అభిప్రాయాలను ప్రభుత్వం ఆచరణలోకి తీసుకోవాలి

శాలిగౌరారం ప్రభాతవార్త: రైతు బంధు పథకం ప్రభుత్వం పక్కాగా అమలు చేయడానికి రైతుల నుంచి సేకరించిన అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోవాలని శాలిగౌరారం పీఏసీఎస్ చైర్మన్ తాల్లూరి మురళి అన్నారు. రైతు బంధు పథకంపై రైతుల అభిప్రాయ సేకరణ ప్రత్యేక సమావేశం పీఏసీఎస్ చైర్మెన్ తాల్లూరి మురళి అధ్యక్షతన శాలిగౌరారంలోని సింగల్ విండో కార్యాలయంలో జరిగింది. మండలంలోని రైతులు పాల్గొని వారి అభిప్రాయాలను సూచనలను తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ రామారావు నాయక్, సీనియర్ ఇన్‌స్పెక్టర్ శ్యామ్ కుమార్, మండల వ్యవసాయాధికారి సౌమ్య శృతి, సింగల్ విండో వైస్ చైర్మన్ సీఎం రెడ్డి, సీఈఓ నిమ్మల ఆంజనేయులు, సింగల్ విండో మాజీ చైర్మెన్లు జమ్ము రమేష్, మామిడి సర్వయ్య, డైరెక్టర్లు రైతులు పాల్గొన్నారు.

# ఈనెల 5న నిర్వహించే టీజీపీఎస్సీ ముట్టడిని విజయవంతం చేయాలి

**నలగొండ అర్బన్ ప్రభాతవార్త:** నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈనెల 5వ తేదీన నిర్వహించే టీజిపిఎస్‌సి ముట్టడిని విజయ వంతం చేయాలని సేవాలాల్ సేన జిల్లా కన్వీనర్ ధనావత్ ప్రకాష్ నాయక్ కోరారు. బుధవారం పట్టణంలోని గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన విలే కరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. టీజీపీఎస్సీ ద్వారా జాబ్ క్యా లెండర్ విడుదల చేసి, గ్రూప్ 1, 2 పోస్టులను పెంచాలని డిమాండ్ చేశారు. 25 వేల పోస్టులతో డీఎస్సీ నోటిఫికేషన్ల విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువసేన జిల్లా అధ్యక్షులు తులసిరామ్ నాయ క్, సేవాలాల్ సేన కోకన్వీనర్ సచిన్ నాయక్, దేవదాస్ నాయక్, గనేష్, రమేష్,కృష్ణ మోహన్,నగేష్,రాజు, సుజాత, వరలక్ష్మి పాల్గొన్నారు.

# బీజేపీ ఆధ్వర్యంలో క్లీన్ ఇండియా కార్యక్రమం

**మోత్కూర్ ప్రభాతవార్త:** డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ బలిదాస్ దివస్ పక్షోత్సవములో భాగంగా బుధవారం మోత్కూర్ బీజేపీ పట్టణ శాఖ అధ్యక్షులు పోచం సోమయ్య ఆధ్వర్యంలో క్లీన్ ఇండియా హెల్త్ ఇండియా ప్లాస్టిక్‌ను తొలగించే కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథి బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు పన్నాల చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా మాజీ అధికార ప్రతినిధి గౌరు శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి చేకూరి మల్లేష్, కార్యదర్శులు కందుకూరి ప్రకాష్, జక్క మోహన్ రెడ్డి, మామిడాల యాకేష్, నాయకులు జినుకుల దశరథ తదితరులు పాల్గొన్నారు.

## బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి కట్టుదిట్టమైన చర్యలు



సీపీ తరుణ్ జోషి ఐపీఎస్

భువనగిరి ప్రభాతవార్త:

సంతోషంగా చదువుకుంటూ ఆటపాటలతో సాగాల్సిన పిల్లల బాల్యాన్ని చిదిమేస్తున్న బాలకార్మిక వ్యవస్థను సమూలంగా నిర్మూలించాల్సిన అవసరం ఉందని రాచకొండ కమిషనర్ తరుణ్ జోషి ఐపీఎస్ పిలుపునిచ్చారు. నేరెడ్ మెట్‌లోని రాచకొండ కమిషనరేట్ కార్యాలయంలో ఆపరేషన్ ముస్కాన్ పదో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తప్పిపోయిన పిల్లలను గుర్తించడం, భిక్షాటన, బాలకార్మికులు, మానవ అక్రమ రవాణా, వెట్టి చాకిరీ మొదలైనవాటిలో నిమగ్నమైన వారిని రక్షించే లక్ష్యంతో చేపట్టిన ఆపరేషన్ ముస్కాన్-10 పనితీరుపై చర్చించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ మాట్లాడుతూ.. సమాజంలో బాలకార్మిక వ్యవస్థ ఒక వ్యాధిలాగ మారిందని, అది ఎంతో మంది అమాయక పిల్లల బాల్యాన్ని నాశనం చేస్తోందని పేర్కొన్నారు. ప్రధానంగా తల్లిదండ్రుల పేదరికం వల్ల పిల్లలు వెట్టిచాకిరీ కోరల్లో చిక్కుకుని తమ బంగారు భవిష్యత్తును కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తల్లిదండ్రుల ఆర్థిక పరిస్థితి ఎలా ఉన్నా, తమ పిల్లలను మాత్రం వెట్టిచాకిరీ కూపంలోకి నెట్టకూడదన్నారు. వెట్టి చాకిరీ నిర్మూలనలో ప్రజా భాగస్వామ్యం ఉండాలని, ప్రజలు కూడా దాన్ని తమ నైతిక బాధ్యతగా భావించాలని పిలుపునిచ్చారు. రాచకొండ పరిధిలో మానక అక్రమ రవాణా, బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని సీపీ పేర్కొన్నారు. ఆపరేషన్ ముసాన్కన్-10 ద్వారా నిరాశ్రయులైన పిల్లలను, భిక్షాటనలో చిక్కుకున్న పిల్లలను, బాలకార్మికులను బలవంతంగా రక్షించడం, పునరావాసం కల్పించడం లక్ష్యంగా జూలై 1 నుండి 31 వరకు ప్రత్యేక డ్రైవ్ చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో డీసీపీ ఉమెన్ సేఫ్టీ ఉషా విశ్వనాధ్, ఏసీపీ వెంకటేశం, రంగారెడ్డి జిల్లా సంక్షేమ అధికారిని పద్మజా రమణి, మేడ్చల్ జిల్లా సంక్షేమ అధికారి కృష్ణారెడ్డి, రంగారెడ్డి జిల్లా సిడబ్ల్యూసి చైర్ పర్సన్ నరేందర్ రెడ్డి, మేడ్చల్ జిల్లా సిడబ్ల్యూసీ చైర్ పర్సన్ శరాజారెడ్డి, యాదాద్రి సిడబ్ల్యూసీ చైర్ పర్సన్ జయశ్రీ, మేడ్చల్ జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ రఘునాధన స్వామి, మేడ్చల్, యాదాద్రి జిల్లాల డిసిపిలు ఇంతియాజ్, సైదులు, బాలరక్ష భవన్ అధికారులు, కార్మిక శాఖ అధికారులు, విద్యాశాఖ అధికారులు, బచపన్ బచావో ఆందోళన్ ప్రతినిధి వెంకటేశ్వర్లు, చైల్డ్ లైన్ అధికారులు, ఇతర రాచకొండ పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## విధి నిర్వహణలో పారదర్శకత వహించాలి

### జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి

### విసిలో అధికారులకు సూచనలు



మర్రిగూడ, 3జులై, ప్రభాతవార్త:

విధి నిర్వహణలో అన్ని శాఖల అధికారులు పారదర్శకత వహించి ప్రజలకు అనుసంధానంగా ఉండాలని నల్లగొండ జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.బుధవాంర మర్రిగూడ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్‌తో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్‌లో మండలంలోని ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ పలు అంశాలపై అధికారులకు సూచనలు ఇచ్చారు. వన మహోత్సవం, ఇసుక అక్రమ రవాణా,గ్రామాల్లో మౌలిక సదుపాయాలు,సీజనల్ వ్యాధులు, శానిటేషన్ పట్ల అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు అందుబాటులో ఉండాలని అధికారులకు సూచించారు.గ్రామాల్లో ఎలాంటి అవకతవకలు జరుగకుండా అధికారులు సమయపాలన పాటించి విధిగా విధులు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో మర్రిగూడ తహసీల్దార్ జిసి మున్నయ్య,ఎస్ఐ కె.రంగారెడ్డి,ఎంపివో రవికుమార్, ఎపి వెంకటేష్,ఏవో సరిత,ఇరిగేషన్ డిఈ లక్ష్మయ్య, ప్రభుత్వ వైద్యులు దీపక్,ట్రాన్స్‌కో ,ఎడ్యుకేషన్,ఆర్ డబ్లూసి,భగీరథ గ్రామాల అధికారులు, గ్రామ కార్యదర్శులు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రైట్ టు రి కాల్‌ను శాసనమండలిలో ప్రవేశపెడతా: తీన్మార్ మల్లన్న

తుర్కపల్లి ప్రభాతవార్త:

రైట్ టు రి కాల్‌ను శాసనమండలిలో ప్రవేశపెడతానని పట్టభద్రుల ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న(అలియాస్ చింతపండు నవీన్ కుమార్) అన్నారు. బుధవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీటీసీల ఆత్మీయ పదవీ విరమణ సన్మాన కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో రైట్ టు రీ కాల్ వలన ప్రజలు ఎన్నుకున్న ప్రజాప్రతినిధులు ఐదు సంవత్సరాలలో పాటు కొనసాగకుండా ప్రజలకు ఎలాంటి సేవ చేయని నాయకులను వెంటనే రైట్ టు రీ కాల్ చేసి ప్రజా ప్రతినిధుల అధికారము నుండి తొలగించే పద్ధతిని రైట్ టు రీకాల్ అని అంటారని అన్నారు. ఈ పద్ధతి ద్వారా ప్రతి ఒక్క రాజకీయ నాయకుడు ఎన్నికల్లో నిలబడే ముందు ప్రజాసేవ చేసే గుణం, లక్షణాలు ఉన్న వారే రాజకీయంలోకి వచ్చి ప్రజలకు సేవ చేస్తారని అన్నారు. ఎలాంటి సేవ చేయని రాజకీయ నాయకులకు బదులు అధికారులు వ్యవస్థను తీసుకొని వచ్చి అధికారులే పాలన చేసే విధంగా రాబోవు కాలంలో కృషి చేస్తానని అన్నారు. ప్రజాప్రతినిధులు ఎన్నుకున్న తర్వాత ఐదేళ్లు పాలన చేయకుండా ఉండే నాయకులకు తగిన విధంగా గుణపాఠం జరుగుతుందని అన్నారు. ఇలాంటి పద్ధతులు విదేశాల్లో విజయవంతం అవుతున్నట్లు రాబోవు కాలంలో దేశంలో కానీ రాష్ట్రంలో కానీ ఈ వ్యవస్థ విజయవంతం అవుతుందని అన్నారు. గ్రామాల్లో విద్య, వైద్యానికి పెద్దపీట వేసి ప్రజలను అన్ని విధాలుగా ముందుకు తీసుకొచ్చే అభివృద్ధి చేస్తామని అన్నారు. తను చదువుకున్న తన సొంత గ్రామమైన మాదాపూర్ గ్రామంలోని ఉన్నత పాఠశాలకు తన నిధుల నుండి రూ.50లక్షలను వెచ్చించి మోడల్ హై స్కూల్‌గా తాయరు చేస్తున్నట్లు తెలిపారు. అందుకుగాను తన వంతుగా తన తండ్రి పేరు మీద రూ.5లక్షలను అందజేస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్క నాయకుడు, ఉన్నత స్థాయిలో ఉన్న ఉద్యోగులు తన గ్రామాల్లో చదువుకున్న పాఠశాలలకు తన వంతు చేయూతను అందించి ప్రభుత్వ పాఠశాల విద్యను మెరుగయ్యే విధంగా చూడాలని అన్నారు. కన్నతల్లిని ఉన్న ఊరును ఏనాడు మర్చిపోవద్దని అన్నారు. ప్రజా ప్రతినిధులు ఎంపీటీసీలుగా ఐదేళ్ల కాలంలో విరమణ ఉంటుంది, కానీ జీవితంలో గ్రామాలను సేవచేసే వారికి విరమణ ఉండదని అన్నారు. అనంతరం ఎంపీపీ, జడ్పీటీసీ, ఎంపీటీసీలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భూక్య సుశీల రవీందర్ నాయక్, జెడ్పి వైస్ చైర్మన్ ధనావత్ బిక్కు నాయక్, వైస్ ఎంపీపీ మహాదేవుని శ్రీనివాస్, పీఎసిఎస్ చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి, మండల స్పెషల్ ఆఫీసర్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ జినుకుల శ్యాంసుందర్, ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీబాయి, తహసిల్దార్ దేశ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## అమ్మ ఆదర్శ పాఠశాల పనులను వేగవంతం చేయండి

### జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

ప్రభాతవార్త, సూర్యాపేట:

అమ్మ ఆదర్శ పాఠశాలలో గుర్తించిన పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం పనుల పురోగతిపై విద్యాశాఖ, ఇంజనీర్లతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలోని 23 మండలంలో గుర్తించిన 330 పాఠశాలలో నిర్దేశించిన సమయానికి మైనర్ పనులు పూర్తి చేయాలని, అట్టి మరమ్మత్తుల పనులకై రూ.6కోట్ల 13 లక్షలకుపైగా నిధులు కేటాయించామని తలిపారు. పనుల పురోగతులపై వారం వారం నివేదికలు అందజేయాలని, పనులు పారదర్శకంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఈఓ అశోక్, వివిధ శాఖల ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శాస్త్రోక్తంగా సుదర్శన హోమం




నార్కట్‌పల్లి, జులై 3 ప్రభాతవార్త

ప్రసిద్ధ వైష్ణవ క్షేత్రం మండలంలోని గోపలాయిపల్లి శ్రీశ్రీ వారిజాల వేణుగోపాల స్వామి ఆలయంలో ప్రతి నెల రోహిణి నక్షత్రాన్ని పురస్కరించుకుని నిర్వహించే సుదర్శన హోమం బుధవారం శాస్త్రోక్తంగా జరిగింది.ఆలయ అనువంశిక ధర్మకర్త కోమటిరెడ్డి మోహన్ రెడ్డి ద ంపతుల ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు వేదమంత్రోచ్ఛరణ మధ్య హోమ కార్యక్రమాన్ని నిర్వహించారు.చుట్టుప్రక్కల గ్రామాలనుండే కాకుండా ఇతర ప్రాంతాలనుండి కూడా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి అమ్మవార్లను దర్శించి పూజించుకున్నారు.అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వినియోగం, అన్న ప్రసాద వితరణ ఏర్పాటు చేశారు.కార్యక్రమంలో హోమంలో పాల్గొన్న దంపతులు, భక్తులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## 50 ఏళ్ల ప్రణాళికతో చౌటుప్పల్ పట్టణాభివృద్ధి

### ప్రమాదాల నివారణ కోసం బ్లాక్ స్పాట్‌లో రూ.114 కోట్లతో ఫ్లై ఓవర్ బ్రిడ్జీల నిర్మాణం

### చిన్నకొండూరు, వలిగొండ రోడ్ల విస్తరణ

### రూ.8 కోట్లతో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ యార్డు నిర్మాణం : మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు

### కోమటిరెడ్డి బ్రదర్స్ సహకారంతోనే అభివృద్ధి



చౌటుప్పల్, జూలై 3 ప్రభాతవార్త

చౌటుప్పల్ మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు నిరంతరం పాటుపడుతున్నామని రాష్ట్ర మున్సిపల్ ఛాంబర్స్ చైర్మన్, చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. చౌటుప్పల్ మున్సిపల్ కార్యాలయంలోని తన చాంబర్‌లో ఆయన బుధవారం విలేకర్లతో మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి కోమటిరెడి ్డ వెంకట్‌రెడ్డి, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిల సహకారంతో 50 ఏళ్ల బృహత్తర ప్రణాళికతో భవిష్యత్తు తరాలను దృష్టిలో పెట్టుకుని అనేక సంక్షేమ అభివృది ్ధ పనులను చేపట్టడం జరుగుతుందన్నారు. పట్టణంలో జాతీయ రహదారిపై ప్రమాదాలు నివారించేందుకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సహకారంతో బ్లాక్ స్పాట్‌లో 2.45 కిలో మీటర్ల పొడువు ఫ్లై ఓవర్ బ్రిడ్జీల నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. తహశీల్దార్ కార్యాలయం నుంచి వలిగొండ క్రాస్ రోడ్డు సమీపంలో వరకు ట్రిబుల్ ఆర్ రోడ్డు సమీపం వరకు ఫ్లై ఓవర్ నిర్మాణం జరుగుతుందన్నారు. బస్టాండ్ నుంచి పోలీస్ స్టేషన్ వరకు పిల్లర్లతో, మిగతా రెండు వైపులా కట్టతో ఫ్లై ఓవర్ బ్రిడ్జీల నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. ఫ్లై ఓవర్‌కు రెండు వైపులా డ్రైనేజీలను నిర్మించడం జరుగుతంఉదన్నారు. ఒకవైపు చెరువు అలుగు నీరు, మరోవైపు వర్షం నీరు వెళ్లేందుకు వీలుగా ఈ నిర్మాణాలు చేయడం జరుగుతుందన్నారు. ఫారెస్ట్ గెస్ట్‌హౌస్ స్థలంలో రూ.8 కోట్ల నిధులతో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ యార్డు నిర్మాణం జరుగుతుందన్నారు. రూ.18 కోట్లతో చిన్నకొండూరు రోడ్డు నిర్మాణం, రూ.10 కోట్లతో వలిగొండ రోడ్డు విస్తరణ పనులు చేపట్టతడం జరగుతందన్నారు. చిన్నకొండూరు రోడ్డు విస్తరణకు ప్రజలు సహకరించాలన్నారు. చౌటుప్పల్ మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరిస్తున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.

# రైతు భరోసాకు నిధులు విడుదల చేయాలి

## -ఉమ్మడి నల్లగొండ జిల్లా మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి

మోటకొండూర్ ప్రభాతవార్త:

రైతు భరోసా నిధులు విడుదల చేయాలని ఉమ్మడి నల్లగొండ డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మహాలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఆరేడు నెలలు దాటిన రైతు భరోసా కింద రైతులకు సహాయం అందించడంలో పూర్తిగా కాలయాపన చేస్తున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో రోహిణి కార్తెలో రైతుబంధు పథకం నిధులు విడుదల చేసే వారని, కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆరుద్ర కార్తి దాటిన రైతులకు రైతు భరోసా నిధులు విడుదల చేయకపోవడం వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. గొర్రెల పెంపకం రైతులను, పాడి రైతులను దృష్టిలో పెట్టుకొని సాగు విస్తీర్ణంను నిర్ణయించి రైతుబంధు నిధులను తక్షణమే విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సుదగాని హరిశంకర్ గౌడ్, మాజీ జెడ్పీటీసీ పల్లా వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీపీ పైల్ల ఇందిర సత్యనారాయణ రెడ్డి, పన్నాల అంజిరెడ్డి, ఎండీ.బురాన్, బీఆర్ఎస్ నాయకులు భూమండ్ల ఐలయ్య, సింగిరెడ్డి నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# చింతకింది వాసుదేవ్ సేవలు చిరస్మరణీయం

ఆలేరు ప్రభాతవార్త:



చింతకింది వాసుదేవ్ సేవలు చిరస్మరణీయం అని ఆలేరు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మహమ్మద్ ఖుర్షీద్ పాషా అన్నారు. బుధవారం ఆలేరులో జరిగిన వాసుదేవ్ మొదటి వర్ధంతి వేడుకల్లో పాల్గొని నివాళులు అర్పించారు. నిబద్ధత, నిజాయితీ కలిగి, పేద కుటుంబంలో జన్మించిన ఆయన పలువురికి మార్గదర్శకులుగా నిలిచారన్నారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని, ఆయన కోరుకున్న బాటలో అందరూ నడుచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన కుమారుడు చింతకింది వెంకటేష్, సీనియర్ పాత్రికేయులు కోడారి వెంకటేష్, మురారి, ఎండి.గౌస్, బలరాం, భూచక్రం, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల భవనాన్ని ప్రారంభించిన జడ్పీటీసీ

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:



మండల పరిధిలోని అనంతారం గ్రామంలో ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు సామల వెంకటేష్ నిధుల నుండి నూతనంగా నిర్మించిన పాఠశాల భవనాన్ని బుధవారం కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన జెడ్పిటీసీ బీరు మల్లయ్య రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మండల ప్రజా పరిషత్ నిధుల నుండి గ్రామాలలో ఉన్న సమస్యలను గుర్తించి కులమతాలకు అతీతంగా పని చేసిన పార్టీ బీఆర్ఎస్ అని, 12 లక్షల వ్యయంతోని పాఠశాల భవనాన్ని నిర్మించి, ఫ్యాన్లు లైట్లతో సహా అన్ని సౌకర్యాలతో వైస్ ఎంపీపీ ఏనుగు సంజీవరెడ్డి, మాజీ సర్పంచ్ చిందం మల్లికార్జున్, మాజీ విద్యా కమిటీ చైర్మన్ సింగిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బొట్టు మల్లేశం, బీఆర్ఎస్ యూత్ ప్రధాన కార్యదర్శి గుమ్ముల మధు, బీఆర్ఎస్ నాయకులు ర్యాకల శ్రీనివాస్, బొబ్బల మీనా రెడ్డి, బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు వినోద్, ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ రంగరాజన్, ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టర్ వినోద, ఉపాధ్యాయురాలు సబితా, శోభ, పీఏసీఎస్ డైరెక్టర్ సురేందర్ రెడ్డి, మచ్చ కృష్ణ, సామల గణేష్, పల్లెపాటి నరసింహా, కృష్ణ, సుబ్బూరి రమేష్, కట్కూరి శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజా సేవ నా లక్ష్యం పిఎసిఎస్ చైర్మన్ ఇమ్మడి రాంరెడ్డి


యాదగిరిగుట్ట ప్రభాతవార్త:



ప్రజలకు సేవ నా లక్ష్యంగా రానున్న రోజుల్లో ముందుకు నడుస్తానన్ని యాదగిరిగుట్ట పిఎసిఎస్ చైర్మన్ ఇమ్మడి రాంరెడ్డి అన్నారు. బుధవారం యాదగిరిగుట్ట మండలం జంగంపల్లి గ్రామంలో తన స్వంత నిధులతో గ్రామంలో వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. గ్రామాల అభివృద్ధికి తన సహకారం ఎప్పుడు ఉంటుందన్నారు. పేద ప్రజలకు సేవ చేయడమే తన లక్ష్యమని తెలిపారు. అంతకుముందు వాటర్ ప్లాంట్ దాతను మాజీ సర్పంచ్ గుండ్ల సరిత మల్లారెడ్డి, గ్రామ ప్రజలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు దీరావత్ రమేష్, మేకల రాజు, మాజీ ఉపసర్పంచ్ గుంటి శ్రీశైలం, సున్నం లక్ష్మయ్య, కౌడె మహేందర్, మాటూరి బాలయ్య, అందె శ్రీశైలం, తిరుమల భాస్కర్, ఆముదాల నర్సింహ్మా, కూరెళ్ల రామచారి, మాటూరి శేఖర్, పద్మారెడ్డి, బద్దం రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుని కుటుంబాన్ని పరామర్శించిన గ్రామీణ వైద్యులు

తుర్కపల్లి ప్రభాతవార్త:



తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామానికి చెందిన కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు దొమ్మాట బాబు తల్లి రాములమ్మ దశదినకర్మ కార్యక్రమాల్లో సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా అధ్యక్షుడు అంబటి చెన్న కిష్టయ్య, ఆయుష్ అనుభవ వైద్యుల సంఘం మండల అధ్యక్షుడు పెండెం రవి, కొండాపురం గ్రామ మాజీ సర్పంచ్ సింగం వెంకటేశంలు హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు దొమ్మాట లింగయ్య, దొమ్మాట రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీపీ, ఎంపీటీసీలను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

తుర్కపల్లి ప్రభాతవార్త:



తుర్కపల్లి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపీపీ, ఎంపీటీసీల పదవి విరమణ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఏలగల రాజయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి కొమ్మిరి శెట్టి నరసింహులు, ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ధనావతన శంకర్ నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, ఓబీసీ సెల్ జిల్లా కోఆర్డినేటర్ దేవరుప్పల ఐలయ్య, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బాలు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# రాజాపేటలో ఘనంగా ప్రజాప్రతినిధుల ఆత్మీయ వీడ్కోలు సమావేశం

## -రాజాపేట చరిత్రలో అవిశ్వాసం లేని ఎంపీపీగా గోపగాని బాలమణి యాదగరిగౌడ్ అంటౌ ప్రతి ఒక్కరి కితాబు

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండలంలో ఎంపీపీ, జెడ్పిటీసీ, వైస్ ఎంపీపీ, ఎంపీటీసీలను బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా సన్మానించి ఆత్మీయ వీడ్కోలు సమావేశం నిర్వహించారు. మండల పరిషత్ కార్యాయలంలోని సమావేశ మందిరంలో ఎంపీఓ దినకర్ అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. ఎంపీపీ గోపగాని బాలమణి యాదగిరి గౌడ్, జెడ్పిటీసీ చామకూర గోపాల్, వైస్ ఎంపీపీ కాయితీ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీలు పారుపల్లి సుమలత, బొద్దుల మౌనిక, దాచేపల్లి రాజు, లేగల శ్రీలత, బుడిగ రేణుక, రాపోలు కవిత, ఎడ్ల నరేష్ రెడ్డి, మేక రాజిరెడ్డి, ఎర్ర స్వరూప, ముబారక్‌లను ప్రత్యేక జ్ఞాపికలు, శాలువాలు, పూలామాలలతో సత్కరించి ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు అన్ని పార్టీల పెద్దలు, అన్ని గ్రామాల ప్రజలు, ఉద్యోగులు పాల్గొని సేవలను అభినందిస్తూ సత్కరించారు. ఐదు సంవత్సరాల పదవి కాలంలో సగం కాలం కరోనా వల్ల సేవలందించలేకపోయినట్లు ప్రజాప్రతినిధులు తెలిపారు. రాజాపేట చరిత్రలో పదిమంది ఎంపీపీలు బాధ్యతలు చేపట్టగా ప్రస్తుత ఎంపీపీ గోపగాని బాలమణి యాదగిరి గౌడ్ మాత్రమే అవిశ్వాసం ఎదుర్కోలేదని, దీంతో మూడు పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులు ఎంపీపీఐ ఎంతో గౌరవం నమ్మకాన్ని కలిగి ఉన్నారని పాల్గొన్న ప్రతి ఒక్కరు ఎంపీపీని అభినందించారు. ఎంపీడీవో నాగమణి, జర్నలిస్టుల ఫోరం అధ్యక్షుడు ఉప్పల రమేష్, గౌరవ అధ్యక్షుడు పెంట రమేష్‌లు కూడా ప్రజాప్రతినిధులను సత్కరించారు.

